శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు వార్త

సోమశిల నీటిమట్టం

అనంతసాగరం, ఏప్రిల్ 6, ప్రభాతవార్త : మండలంలోని సోమశిల జలాశయానికి ఎగువ ప్రాంతాల నుంచి సోమవారం సాయంత్రానికి 1296 క్యూసెక్కుల వంతున వరద ప్రవాహం నమోదైంది. జలాశయం పూర్తి సామర్థ్యం 78 టిఎంసిలు కాగా ప్రస్తుతం జలాశయం లో 59.360 టిఎంసిల నీరు నిల్వ ఉంది. ఎస్ఎఫ్‌సికి 350, ఎన్ఎఫ్‌సికి 350, పెన్నా డెల్టా 500 క్యూసెక్కుల వంతున నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం 97.960 మీటర్ల మేర నీటిమట్టం నమోదైందని జలాశయం అధికారులు తెలిపారు.

విడవలూరు రెవెన్యూ కార్యాలయం ఆకస్మిక తనిఖీ

- జిల్లా కలెక్టర్ హిమాన్ష్ శుక్ల

నెల్లూరు కలెక్టరేట్, ఏప్రిల్ 6, ప్రభాతవార్త జిల్లా కలెక్టర్ హిమాన్ష శుక్ల సోమవారం సాయంత్రం క్షేత్రస్థాయి పరిశీలనలో భాగంగా విడవలూరు మండలంలో పర్యటించా రు. తొలుత పార్ల పల్లి వద్ద రోడ్డుపై దాన్యాన్ని ఉంచిన రైతులతో ముచ్చటిచ్చి ఎంత దిగుబడి వచ్చింది ధాన్య సేకరణ జరుగుతుందా వివరాలు సేకరించారు. అనంతరం విడవలూరు మండల రెవెన్యూ అధికారి కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. అందులో భాగంగా ప్రతి సోమవారం వచ్చే ప్రజా ఫిర్యాదులకు సంబంధించి క్లోజర్ ఫైల్స్‌ను పరిశీలించారు. మ్యుటేషన్స్, లేట్ రిజిస్ట్రేషన్లు జనన మరణాలు ధ్రువీకరణ పత్రాలు మంజూరు తదితర వ్యవసాయలను కులంకుశంగా పరిశీలించారు. ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్లు, కుల ధృవీకరణ పత్రాల జారీలకు సంబంధించి వివరాలు సేకరించి తగిన సలహాలు సూచనలు సిబ్బందికి అందజేశారు. పిజిఆర్ఎస్‌లో వచ్చే దరఖాస్తులకు కచ్చితంగా ఎండార్స్మెంటులను ప్రొపర్‌గా మండల రెవెన్యూ అధికారి చంద్రశేఖర్‌కు సూచించారు. అనంతరం మండల వ్యవసాయ అధికారి లక్ష్మితో మాట్లాడుతూ ధాన్య సేకరణ పై వివరాలు అడిగి తెలుసుకున్నారు. దీనిపై మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ 90 శాతం హార్వెస్టింగ్ జరిగిందని ధాన్య సేకరణలో విషయంలో ఎటువంటి లోపాలు లేవని సజావుగా ప్రక్రియ కొనసాగుతుందని ఆమె జిల్లా కలెక్టర్‌కు వివరించారు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పనులపై సమీక్షిస్తూ మండల అభివృద్ధి అధికారి నగేష్ కుమారిని వివరాలు అడిగి తెలుసుకున్నారు ఎన్ని కిలోమీటర్ల మేర, ఎక్కడెక్కడ జాతీయ ఉపాధి హామీ పనులు జరుగుతున్నది వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కావలి రెవిన్యూ డివిజనల్ అధికారి ఎలీషాతో మాట్లాడుతూ కావలి డివిజన్ పరిధిలోని మండల రెవెన్యూ అధికారులతో సమావేశాలు నిర్వహించి పిజిఆర్ఎస్‌లో వచ్చిన అర్జీలను సత్వరమే పరిష్కరించవలసిందిగా సూచించాలన్నారు. అదేవిధంగా సరైన ఎండార్స్మెంట్లు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి పంచాయతీరాజ్ డిఇ మోహన్, వివిధ శాఖల అధికారులు, మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం

- పరిష్కార వేదికకు 291 అర్జీలు
- జిల్లా కలెక్టర్ హిమాన్ష్ శుక్ల

నెల్లూరు కలెక్టరేట్, ఏప్రిల్ 6, ప్రభాతవార్త సోమవారం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. కలెక్టర్ హిమాన్ష శుక్లా, జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు, డిఆర్ఓ విజయ్ కుమార్, తెలుగు గంగ స్పెషల్ కలెక్టర్ హరిశ్చంద్రా రెడ్డి తెలుగు గంగ స్పెషల్ అధికారి కేశవర్ధన్ రెడ్డి, డి.పి.ఓ వసుమతి, సర్వే ల్యాండ్ రికార్డ్స్ డిప్యూటీ డైరెక్టర్ నాగ శేఖర్ అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు అర్జీలను పరిష్కరించాలన్నారు. ప్రధానంగా భూసమస్యలు, ఇతర రెవెన్యూ అంశాలకు మరియు పింఛన్లకు సంబంధించి అర్జీలు ఎక్కువగా వస్తున్నాయని వాటిని పరిష్కరించే దిశగా అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. పరిష్కరించలేని సమస్యను ఎందుకు పరిష్కరించలేకపోతున్నారో అర్జీదారులకు సవివరంగా వివరించాలన్నారు. కి పెర్ఫార్మెన్స్ ఇండికేటర్ అప్ లోడ్ విషయంలో కొన్ని శాఖలు ఇంకా మొదలు పెట్టలేదని, మరికొన్ని శాఖలు వెనకంజలో ఉన్నాయన్నారు. శాఖల వారీగా సమీక్షించి ఈ నెల 8వ తేది లోపు కి పెర్ఫార్మెన్స్ ఇండికేటర్ ప్రక్రియను పూర్తిచేయాలని ఆయన సూచించారు. ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం సజావుగా సాగేందుకు అన్ని ఏర్పాట్లును జిల్లా అధికారులు చేపట్టారు. వీటిలో సహాయకులతో కూడిన అర్జీల స్వీకరణ కౌంటర్లు, రిసెప్షన్ సదుపాయం, జిల్లా, మండల స్థాయి అధికారుల హాజరు, వికలాంగులకు ప్రత్యేక సదుపాయాలు, తాగునీటి సౌకర్యం, అర్జీల పర్యవేక్షణ, ప్రత్యేక క్యూ లైన్లు తదితర ఏర్పాట్లు చేయడంతోపాటు షామ్యానలు వేసి నీడను కల్పించారు. సోమవారం జరిగిన ప్రజాఫిర్యాదుల పరిష్కార వేదికలో ఫిర్యాదుల స్వీకరణ త్వరితగతిన పరిష్కారానికి డివిజనుల వారీగా రెవెన్యూ క్లినిక్ ప్రత్యేక కౌంటర్లను తిక్కన ప్రాంగణంలో ఏర్పాటు చేసి అర్జీల సత్వర పరిష్కారానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లాఅధికారులు పాల్గొన్నారు.

పరిష్కార వేదికకు 291 అర్జీలు

జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగే పరిష్కార వేదికకు మొత్తం 291 అర్జీలు వచ్చాయి దీంట్లో రెవెన్యూ 114, మున్సిపల్ శాఖ 32, పోలీస్ శాఖ 26, సర్వే శాఖ 18 మరిన్ని తదితర ఉన్నాయి.

కోవూరులో 900 బస్తాల రేషన్ బియ్యం పట్టివేత

కోవూరు,ఏప్రిల్ 6, ప్రభాతవార్త నెల్లూరు జిల్లా కోవూరు మండల పరిధిలో కోవూరు హై వే పై కోవూరు ఎస్.ఐ ముత్యాలరావు వాహనాలు తనిఖీ నిర్వహిస్తున్న సమయంలో 12 గంటల ప్రాంతంలో నెల్లూరు గ్రాండ్ హోటల్ సమీపంలో ఒంగోలు నుండి వస్తున్న లారీలో సుమారు 900 తెల్ల బస్తాలులో రేషన్ బియ్యం తరలిస్తూ పట్టుబడడం జరిగింది. టీటి బాలకోటమ్మ, స్థానిక తహసీల్దార్ విజులెన్స్ వారు చెక్ చేయగా రేషన్ బియ్యంగా నిర్ధారించి కోవూరు పోలీస్ స్టేషన్‌కు తరలించడం జరిగింది.తదుపరి రేషన్ బియ్యన్ని గోడౌన్‌కు తరలించి బియ్యం లారీని సీజ్ చేసి నివేదికన సమర్పించడం చేయడం జరుగుతుందని తెలిపారు.

ఘనంగా జాతీయ సముద్ర దినోత్సవ వేడుకలు

ముత్తుకూరు, ఏప్రిల్ 6, ప్రభాతవార్త జాతీయ సముద్ర దినోత్స వ వేడుకలు అదాని కృష్ణపట్నం పోర్ట్‌లో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అదాని కృష్ణపట్నం పోర్టు సీఈవో జగదీష్ పటేల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సముద్ర రంగంలో పనిచేసే వారి అమూల్యమైన సేవలను ప్రశంసిస్తూ, భవిష్యత్తు కోసం సముద్ర రంగాన్ని మరింత ఉపయోగించుకోవలసిన అవసరముందని చెప్పారు. సముద్ర రంగం ఆర్థిక వ్యవస్థ, వాణిజ్యం, కనెక్టివిటీని బలోపేతం చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా సామూహిక మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ముఖ్య అతిథి జగదీష్ పటేల్ నావికులు, కోస్ట్ గార్డ్ సిబ్బంది, కస్టమ్స్ అధికారులు, వ్యాపార భాగస్వాములు, ఓడరేవు ఉద్యోగులు స్థానికులతో కలిసి భద్రత, సామర్థం, పర్యావరణ అనుకూల పద్ధతులకు కట్టుబాట్లను పునరుద్ఘాటిస్తూ సముద్ర వారసత్వానికి కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు.

84.75 లక్షలతో కనిగిరి రిజర్వాయర్ మెయిన్ కెనల్ పూడికతీత పనులు ప్రారంబించిన మంత్రి ఆనం

నంగం ఏప్రిల్ 6 ప్రభాతవార్త సంగం మండలంలో జలధార పండుగ వాతవారణంలో దేవదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి గంగమ్మ తల్లికి చీర సారె సమర్పించి 84.75 లక్షలతో గాంధీ జనసంఘం వద్ద కనిగిరి రిజర్వాయర్ మెయిన్ కెనాల్ లో పూడికతీత పనులను దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతు 15 సంవ్సరాలుగా జలకళ కొరవడిందని చెప్పారు. జలసిరి పధకానికి కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని చెప్పారు. భూగర్భ జలాలలు వృదా కాకుండా వెలికి తీసే కార్యక్రమమే ఈ జలసిరి అని చెప్పారు. గ్రామాల్లో నీరు సంవృద్ధిగా ఉంటేనే గ్రామాలకు సంపద చేకూరుతుందని అన్నారు. కాలువల పూడికతతో కాలువలలో వున్న గుర్రపు డెక్క అవిని ్న తొలగిస్తే సాగునీరు ఎటువంటి అడ్డంకులు లేకుండా ముందుకు సాగుతాయని అన్నారు. గత ప్రభుత్వంలో సాగునీటి కాలువలను నిర్లక్ష్యం చేశారని విమర్శించారు. గతంలో చంద్రబాబు నాయుడు నీరు చెట్టు వంటి కార్యక్రమాలు, ఇంకుడు గుంటలు ఏర్పాటు చేసి భూగర్భ జలాలు పెంచాలని కృషి చేశారని అన్నారు. అయితే వైసిపి ప్రభుత్వం వాటన్నింటిని విస్మరించారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జలసిరి కార్యక్రమాన్ని చేపట్టి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో విజయవంతం చేయాలని సూచించారు. 15 వరకు సాగునీటి కి సంబందించి ఏమి అవసరాలు కావాలో తెలుసుకొని, నివేదికలు తయారు చేసి ప్రభుత్వానికి పంపించి పనులు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. అనంతరం నియోజకర్గం లోనిన సాగునీటి సంఘం అధ్యక్షులతో సమావేశం నిర్వహించి వారికి జలసిరి యొక్క ఆవశ్యకతను తెలియజేశారు. ఈకార్య క్రమాన్ని విజయవంతం చేసేందుకు నీటి సంఘం అధ్యక్షులు, డైరక్టర్లు అందరు సమిష్టిగా కృషి చేయాలని అన్నారు. ఈకార్యక్రమంలో ఇరిగేషన్ ఎస్‌సి దేశినాయక్, ఆర్‌డిఒ పావనీ, డ్వామా పీడి, తహసిల్దారు సోమ్లానాయక్, సోమశిల ప్రాజక్టు అధ్యక్షులు కేశవచౌదరి, రాష్ట్ర డైరక్టర్ రమేష్‌నాయుడు, ఏఎంసి చైర్మన్ జనార్దన్ నాయుడు, నీటి సంఘం అధ్యక్షులు సూరా శ్రీనివాసులురెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు బాణా శ్రీనివాసులురెడ్డి, ఆనం ప్రసాద్‌రెడ్డి,వగదాల రఘురామయ్య,మానికల కృష్ణమూర్తి, మర్రిపాడు నాయకులు జనార్దన్‌రరెడ్డి, హరిరెడ్డి నీటి సంఘం ఉపాధ్యాక్షులు పూసా శ్రీధర్, ఇరిగేషన్ ఏఇ వినయ్, అన్నారెడ్డిపాళెం నాయకులు పొనకా హజరత్‌రెడ్డి, దువ్వూరు నాయకులు పందికోటయ్య, హజరత్‌రెడ్డి, మారంపూడి జగదీష్, జెండాదిబ్బ నాయకులు నెల్లూరు పెంచలయ్య, వెంకటరత్నం, జబ్బార్, పలువురు నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

రైతులను నిండా ముంచిన అకాల వర్షం

మనుబోలు ఏప్రిల్ 6 ప్రభాతవార్త మనుబోలు మండలంలో సోమవారం తెల్లవారు జామున కురిసిన అకాల వర్షానికి రైతుల నిండా మునిగిపోయారు. బద్దెవోలు క్రాస్‌రోడ్డులో 100 పుట్లపైగా ధాన్యమును కోనేవాళ్ళు లేకపోవడంతో ఆరబెట్టి ఉన్నారు. అయితే తెల్లవారు జామున వర్షం రావడంతో బిపిటిలు, షుగర్‌లెస్‌లు 90 పుట్లు ధాన్యం తడిసి ముద్దయి పోయింది. అసలే గిట్టుబాటు ధరలు లేక అల్లాడిపోతున్న రైతులకు అకాల వర్షం శాపంగా మారింది. తడిసి ముద్దయిన ధాన్యాన్ని కోనేవారు లేకపోవడంతో తమ పరిస్థితి ఏమిటి అని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎకరానికి 30 వేల రూపాయాలు ఖర్చు చేసి ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యానికి ఒకవైపు గిట్టుబాటు ధర లేక మరోవైపు అకాల వర్షంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. అంతకౌలు రైతులు కావడంతో అప్పులలో మునిగిపోయారు. ప్రభుత్వం ఆదుకోకపోతే ఆత్మహత్యలే శరణ్యమని వాపోతున్నారు.

అతి పెద్ద పార్టీగా భారతీయ జనతా పార్టీ

- కర్నాటి ఆంజనేయరెడ్డి

నెల్లూరు అగ్రికల్చర్, ఏప్రిల్ 6, ప్రభాతవార్త నెల్లూరు నగరం స్టోన్ హౌస్ పేట మండలం 9వ డివిజన్ నవాబు పేట పెట్రోల్ బంకు వద్ద, 7వ డివిజన్ శెట్టిగుంట రోడ్డు పిండి మిల్లు సెంటర్‌లో సోమవారం భారతీయ జనతా పార్టీ జెండా ఆవిష్కరణల కార్యక్రమం జరిగింది. ఈకార్యక్రమాలకు ముఖ్య అతిధిగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర మీడియా ప్యానలిస్టు కర్నాటి ఆంజనేయరెడ్డి విచ్చేసి పార్టీ జెండాను ఎగురవేశారు. వారు మాట్లాడుతూ 1980లో పార్టీ ప్రారంభమై ఈరోజు భారతదేశ వ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ విస్తరించడం జరిగింది. మూడు సార్లు నరేంద్ర మోడీ నాయకత్వంలో అధికారంలో ఉన్నాము, ప్రపంచంలోనే అతి పెద్ద పార్టీగా భారతీయ జనతా పార్టీ ఉండడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. సీనియర్ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు అందరికి పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్టోన్ హౌస్ పేట మండల అధ్యక్షులు కోసూరు వెంకట సుధీర్, బీజేపీ రాష్ట్ర గిరిజన మోర్చా ఉపాధ్యక్షులు పొట్టూరు శ్రీనివాసులు, రాష్ట్ర మహిళా మోర్చా కోస్తాంధ్ర ఇన్‌చార్జి లక్ష్మీ ప్రియ, బీజేపీ జిల్లా కార్యదర్శి మేడేపల్లి రత్నం నాయుడు, జిల్లా మైనార్టీ మోర్చా అధ్యక్షులు లాల్ కాజా మస్తాన్, బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి వి.హర్షవర్ధన్, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి నాటక రాని జయచంద్ర, జిల్లా కార్యవర్గ సభ్యులు నీలిశెట్టి కోటేశ్వరరావు, ఎర్రమల్లి హరికృష్ణ, జిల్లా మహిళా మోర్చా ఉపాధ్యక్షులు కారుణ్య, జిల్లా సోషల్ మీడియా కోకన్వీనర్ పొట్టి శివశంకర్, స్టోన్ హౌస్ పేట మండల ప్రధాన కార్యదర్శి గాదంశెట్టి వెంకట సురేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

నీటి సంరక్షణలో ప్రజలు భాగస్వాములు కావాలి

- గంగవరం క్రాస్ రోడ్డు సదరన్ ఛానల్ వద్ద
- సాగు నీటి కాలువల నిర్వహణ
- నీటి పాడుపుపై అవగాహన సభ

కోవూరు, ఏప్రిల్ 6, ప్రభాతవార్త : నీటి భద్రత అనేది కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదు ప్రతి రైతు భాగస్వామి కావాలి. పిపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇప్పటికే నియోజకవర్గ పరిధిలోని చాలా సాగునీటి కాలువలలో పూడిక తీశాం. పెన్నా డెల్టా చైర్మన్ జెట్టి రాజగోపాల్ రెడ్డి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలు, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి సూచనల మేరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నీటి భద్రత సాగు నీటి సంఘాల బాధ్యత 100 రోజుల ప్రత్యేక కార్యక్రమం కోవూరు నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించారు. పెన్నా డెల్టా చైర్మన్ జెట్టి రాజగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో కోవూరు మండలం గంగవరం క్రాస్ రోడ్డు సదరన్ ఛానల్ వద్ద సాగునీటి సంఘాల నేతలు రైతులతో ర్యాలీ అనంతరం అవగాహన సదస్సు జరిగింది.

పెన్నా డెల్టా చైర్మన్ జెట్టి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ

ఏప్రిల్ 6 నుండి జులై 5 2026 వరకు 4 దశల్లో సాగే 100 రోజుల కార్యక్రమంలో ప్రధానంగా శిథిలావస్థకు చేరిన చెరువులను బాగు చేయడం. చెరువు కట్టలు తెగకుండా పటిష్టమైన చర్యలు చేపడతామన్నారు. సాగు నీటి కాలువల్లో పేరుకుపోయిన పూడికను తొలగించి నీటి ప్రవాహానికి అడ్డంకులు లేకుండా చేయడం ద్వారా సాగునీటి సరఫరాలో జరిగే వృధాను అరికట్టి చివరి ఆయకట్టు రైతుకు కూడా నీరు అందచేయవచ్చన్నారు. పిపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎఫ్ డి ఆర్ నిధులతో ఇప్పటికే నియోజకవర్గ పరిధిలోని చాలా సాగునీటి కాలువలలో పూడిక తీయడం జరిగిందన్నారు. అనంతరం ఇరిగేషన్ శాఖ అధికారులు మాట్లాడుతూ వర్షపు నీటిని నిల్వ చేయడం ద్వారా భూగర్భ జలమట్టాన్ని పెంచే కార్యక్రమాలు చేపట్టాలని రైతులకు సూచించారు. నీటి భద్రత అనేది కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని ప్రతి రైతు సాగునీటి సంఘాల ప్రాథమిక బాధ్యతగా స్వీకరించాలని కోరారు. సాగు నీటి కాలువల నిర్వహణ నీటి పొదుపుపై ప్రజల్లో చైతన్యం తీసుకురావడమే ఈ 100 రోజుల లక్ష్యమని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఎస్ ఇ దేశి నాయక్, ఎఇ లు అలి, ప్రసాద్, సాగునీటి సంఘ అధ్యక్షులు బత్తల హరికృష్ణ, పాశం శ్రీహరి రెడ్డి, అత్తిపల్లి శివారెడ్డి లతో పాటు జొన్నవాడ ఆలయ చైర్మన్ తిరువూరు అశోక్ రెడ్డి, కోవూరు టిడిపి అధ్యక్షులు ఇంత మల్లారెడ్డి, ఎంపీటీసీ నాగరాజు, ఆదాల శివారెడ్డి, రేబాల రమణారెడ్డి, వెంకురెడ్డి, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నా.

వెంకటేశ్వర్లు ఘోర బస్సు ప్రమాదంలో మృతి చెందడం బాధాకరం

- రాష్ట్రంలో ఇలాంటి ఘోరాలు జరగకుండ చర్యలు తీసుకోవాలి
- వైసిపి మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ కాకాణి పూజిత

పొదలకూరు, ఏప్రిల్ 6, ప్రభాతవార్త ఘోర బస్సు ప్రమాదంలో వెంకటేశ్వర్లు మృతి చెందడం బాధాకరమని, రాష్ట్రంలో ఇలాంటి ఘోరాలు జరగకుండా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వైసిపి మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ కాకాణి పూజిత పేర్కొన్నారు. సోమవారం కాకాణి పూజిత ఇటీవల ప్రకాశం జిల్లా, మార్కాపురం వద్ద ప్రమాదం జరిగి, బస్సు కాలి పోయిన సంఘటనలో మృతి చెందిన ముత్తంగి వెంకటేశ్వర్లు కుటుంబాన్ని, పొదలకూరు గ్రామ పంచాయతీ, వెంకటేశ్వర నగర్‌లోని నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చి ధైర్యం చెప్పారు. మృతి చెందిన వెంకటేశ్వర్లు కుటుంబానికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున రూ. 1 లక్ష రూపాయల ఆర్థిక సాయాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆర్థిక సాయం ప్రాణాన్ని నిలబెట్ట లేకపోయినా, ఆ కుటుంబం ఒంటరిది కాదని, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని చెప్పడానికే ఇక్కడికి వచ్చామన్నారు. ప్రైవేట్ వాహనాలు, బస్సుల నిర్వహణపై ప్రభుత్వం సరైన నిబంధనలు అమలు చేయాలి, తనిఖీలు నిరంతరం జరగాలి రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి వరుసగా అవాంఛనీయ ఘటనలు జరుగుతూనే ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేసారు. డ్రైవర్ల నిర్లక్ష్యం లేదా వాహనాల్లోని సాంకేతిక లోపాలపై రవాణా శాఖ అధికారులు కఠినంగా వ్యవహరించాలి.భవిష్యత్తులో ఇటువంటి పొరపాట్లు పునరావృత్తం కాకుండా చూసుకోవాలన్నారు. వెంకటేశ్వర్లు ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబానికి మనోధైర్యం ప్రసాదించాలని దేవున్ని వేడుకుంటున్నానన్నారు. కూటమి పాలనలో ప్రమాదం జరిగినప్పుడు సమయానికి అంబులెన్స్ రాక అనేక ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయని ఆరోపించారు. ఆంధ్ర రాష్ట్రంలో 108 సేవలకు ఫోన్ చేస్తే 26 నిమిషాల వరకు ఎవరూ స్పందించని పరిస్థితి నెలకొందన్నారు. అంబులెన్స్ సమయానికి వచ్చి, సరైన వైద్యం అంది ఉంటే ప్రమాద బాధితులలో కొంతమంది ప్రాణాలైనా దక్కేవన్నారు. కూటమి ప్రభుత్వానికి ప్రజల సంక్షేమం కంటే రెడ్ బుక్ రాజ్యాంగం అమలు చేయడమే ముఖ్యమైందన్నారు. కేవలం వైఎస్ఆర్ సీపీ నాయకులపై కక్షసాధింపు చర్యలకే ప్రాధాన్యత ఇస్తున్నారే తప్ప, అభివృద్ధి, సంక్షేమం, అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. అధికారులు, ప్రభుత్వ యంత్రాంగం అంతా ప్రతిపక్ష పార్టీ నేతలపై నిందలు వేయడంలో బిజీగా ఉండటం వల్ల రవాణా భద్రత, ప్రైవేట్ వాహనాల నిబంధనల తనిఖీ, వంటి కీలక అంశాలను గాలికొదిలేశారన్నారు. కూటమి ప్రభుత్వం కేవలం నష్టపరిహారం చెల్లించడం వల్ల ప్రయోజనం లేదు. ఇటువంటి దారుణ ఘటనలు పునరావృతం కాకుండా మూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. జగనన్న హయాంలో ఎంతో వేగంగా అందిన 108 అంబులెన్స్ సేవలు, నేడు కూటమి పాలనలో ఎందుకు విఫలమవుతున్నాయో అర్థం కావడం లేదన్నారు. ఒక నిండు ప్రాణం కోల్పోయిన తర్వాత దానిని తిరిగి తీసుకురాలేము, నన్ను ఎంతో కలివిడిగా వేసిందన్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం కళ్లు తెరిచి, రాష్ట్రంలో ఇలాంటి ఘోరాలు పునరావృతం కాకుండా చూడాలన్నారు.

దివ్యాంగులకు ప్రభుత్వం అండగా ఉంటుంది

ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి

వెంకటాచలం ఏప్రిల్ 6 ప్రభాతవార్త : దివ్యాంగులకు ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పేర్కొన్నారు. నియోజకవర్గ కేంద్రమైన వెంకటాచలంలో ఓనిలి కంపెనీ సకారంతో ఏర్పాటుచేసిన ట్రైసైకిలను దివ్యాంగులకు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దివ్యాంగులు ట్రై సైకిల్ సహాయంతో 30 కిలోమీటర్ల వరకు తన కార్యకలాపాలు నిర్వహించుకోవచ్చు అన్నారు. దివ్యాంగులు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. దివ్యాంగులకు ఇప్పుడు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు.

రాష్ట్రంలో వెలివేసిన పార్టీ వైసిపి రాధాకృష్ణను విమర్శించే నైతిక హక్కు నీకు లేదు

ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి రాష్ట్రంలో వెలివేషన్ పార్టీ వైసీపీ పార్టీ అని, 11 పార్టీలు ముక్తకండంతో అమరావతి ఆమోదం తెలిపితే వైసిపి నాయకులు అమరావతికి వ్యతిరేకంగా నినాదాలు చేయడం సిగ్గుచేటు అన్నారు. ఏబీఎన్ ఆంధ్రజ్యోతి రాధాకృష్ణ అని విమర్శించే నైతిక హక్కు కాకానికి లేదన్నారు. గత వైసిపి ప్రభుత్వం లో అనేకమంది అధికారాలు సస్పెండ్ అయ్యారని, కొంతమందికి జైలుకెల్లారని, నీ అవినీతికి అంతు లేకుండా పోయిందన్నారు. సొంత తల్లి, చెల్లిని, విడివి పెట్టని పార్టీ వైసీపీ పార్టీ అన్నారు. గతంలో దాడులు దుర్మార్గాలు అక్రమ కేసులు జైలు పంపడం తప్ప అభివృద్ధి శూన్యమన్నారు. సొంత చెల్లి,అన్న కోసం పాత్ర పాదయాత్ర చేస్తే అధికారంలోకి రాగానే చెల్లిని విస్మరించి ఇబ్బంది పెట్టడం దారుణం అన్నారు. 11 సీట్లకు పరిమితం చేసిన ఇంకా బుద్ధి రాలేదన్నారు.

జెండాకు మనం రక్షణగా ఉండి, ఆజెండా ద్వారా మనం రక్షించబడాలి

– రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయండి – కర్నాటి ఆంజనేయరెడ్డి

నెల్లూరు అగ్రికల్చర్, ఏప్రిల్ 6, ప్రభాతవార్త–వైద్యం : నెల్లూరులోని మైపాడు రోడ్డు ప్రశాంతి నగర్, కిసాన్ నగర్ సెంటర్‌లో బీజేపీ 46వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సోమవారం బీజేపీ జిల్లా అధ్యక్షులు శీపారెడ్డి వంశీధర్‌రెడ్డి మన ఊరు మన జెండా కార్యక్రమంలో భాగంగా పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అందరికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.సురేంద్ర రెడ్డి, మీడియా ప్యానలిస్టు కర్నాటి ఆంజనేయరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు రాజేష్, మండల ప్రధాన కార్యదర్శి శరవణ, మాజీ నగర అధ్యక్షులు మండ్ల ఈశ్వరయ్య, మీడియా ఇన్‌చార్జి చిన్నారెడ్డి, శ్రీనివాసులురెడ్డి, ఫణిరాజు, స్థానిక నేతలు తదితరులు ఉన్నారు. ఈసందర్భంగా కర్నాటి ఆంజనేయరెడ్డి మాట్లాడుతూ జెండా ఆవిష్కరించడమే కాదు జెండాకు కార్యకర్తలు రక్షణగా ఉంటే, ఆ జెండా మనకు రక్షణగా ఉంటుందన్నారు. మూడవ సారి భారతీయ జనతా పార్టీ కేంద్రంలో అధికారంలోకి రావడమే కాదు, ప్రస్తుత ఫలితాలు ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో కూడా బీజేపీకి అనుకూల పవనాలు వీస్తున్నాయని చెప్పారు. రాబోయే స్థానిక సంస్థలు ఎన్నికల్లో మన పార్టీ విజయం సాధించేందుకు అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని స్థానిక నాయకత్వాన్ని కోరారు. పార్టీ బలోపేతం కోసం స్థానిక నాయకులు ప్రయత్నాలు సాగించాలన్నారు.

పార్టీ పటిష్టత కోసం అందరం కలిసి పనిచేద్దాం

నెల్లూరు అగ్రికల్చర్, ఏప్రిల్ 6, ప్రభాతవార్త : నెల్లూరులోని గాంధీ బొమ్మ వద్ద నున్న శివాజీ సెంటర్లో పార్టీ ఆవిర్భావ దినోత్సవం, మన ఊరు మన జెండా కార్యక్రమంలో భాగంగా భారతీయ జనతా పార్టీ శ్రేణులు పతాకా విష్కరణ గావించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.సురేందర్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు రాజేష్, పార్టీ నెల్లూరు రూరల్ ఇన్‌చార్జి మండ్ల ఈశ్వరయ్య, లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ బీఆర్ రంగరాజన్, జిల్లా లీగల్ సెల్ నేత పెటేటి భాస్కర్, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి హర్షవర్ధన్, ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షులు సీహెచ్ చంద్రశేఖర్, కే.వీరరాఘవులు, కేవీ సుబ్రహ్మణ్యం, స్థానిక బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండ్ల ఈశ్వరయ్య, బీఆర్ రంగరాజన్ మాట్లాడుతూ గతంలో బీజేపీ అదినాయకులుగా ఉన్న ఎల్‌కే అద్వానీ, అటల్ బిహారి వాజ్‌పేయి పార్టీకి దిశ దశ చూపారని వారి మార్గంలో నేడు దేశ ప్రధాని నరేంద్ర మోడీ నడుచుకుంటూ అందరికి ఆదర్శవంతమైన పాలన అందిస్తున్నారని చెప్పారు. ఆయన నాయతక్వంలో పని చేస్తూ జిల్లాలో పార్టీ బలోపేతం దిశగా అందరూ కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. 13వ ఉపరాష్ట్రపతిగా ఉన్న సమయంలో పెద్దలు ముప్పవరపు వెంకయ్య నాయుడు శివాజీ సెంటర్‌లో తొలిసారి పార్టీ పతాకావిష్కరణ గావించారని, నేడు 46వ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగాపార్టీ శ్రేణులు అందరం వేడుకలు చేసుకోవడం జరుగుతుందన్నారు. ఇలాంటి పెద్దలను పార్టీ కార్యకర్తలు ఆదర్శంగా తీసుకొని ముందుకెళ్లాలని సూచించారు.

డయల్ యువర్ ఎస్‌ఈ కార్యక్రమానికి 8 ఫిర్యాదులు నమోదు

నెల్లూరు, ఏప్రిల్ 6, ప్రభాతవార్త–వైద్యం :నెల్లూరులో ఆంధ్రప్రదేశ్ దక్షిణప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన డయల్ యువల్ ఎస్‌ఈ కార్యక్రమానికి జిల్లాలోని వివిధ డివిజన్ల నుండి మొత్తం 8 ఫిర్యాదులు అందినట్లు సూపరింటెండింగ్ ఇంజనీర్ కే.రాఘవేంద్రం తెలిపారు. అందిన ఫిర్యాదులు ఫ్యూజ్ బాక్స్ ఏర్పాటు, బిల్లింగ్ సమస్యలు, లో ఓల్టేజి, నూతన సర్వీసు సంబధిత సివిల్ వివాదాలు తదితర అంశాలకు సంబంధించినవని తెలిపారు. ప్రతి ఫిర్యాదును అత్యంతప్రాధాన్యతతో పరిగణించి సంబంధిత అసిస్టెంట్ ఇంజనీర్లకు వెంటనే పంపించి పరిష్కారం అనంతరం ఫొటోలతో కూడిన నివేదిక సమర్పించాలని ఆదేశించినట్లు తెలిపారు. వినియోగదారుల సమస్యలను వేగంగా పరిష్కరించాలనే లక్ష్యంతోప్రతి సోమవారం డయల్ యువర్ ఎస్‌ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని వినియోగదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని తమ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్(టౌన్) శ్రీధర్, డిప్యూటీ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ మునీంద్ర, అసిస్టెంట్ ఇంజనీర్లు తిరుపతయ్య, నరసింహారావు, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

కావలిలో ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవం

కావలి, ఏప్రిల్ 6 ప్రభాతవార్త : భారతీయ జనతా పార్టీ కావలి పట్టణశాఖ ఆధ్వర్యంలో అధ్యక్షులు మంద కిరణ్‌కుమార్ అధ్యక్షతన బిజెపి పార్టీ ఆవిర్భావదినోత్సవం సోమవారం స్థానిక రామ్మూర్తి పేటలో పార్టీ జెండావిష్కరణ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుండ్లపల్లి భరత్‌కుమార్ పాల్గొని ప్రసంగించారు. పార్టీ చరిత్ర, సిద్దాందాలలపై వివరించారు. ఏప్రిల్ 6న అటల్‌బీహారి వాజ్‌పాయి, ఎల్‌కె.అద్వాని వంటి మహనీయులు నాయకత్వంలో ఆవిర్భవించిన బిజెపి నేడు నరేంద్రమోదీ నాయకత్వంలో ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ శక్తిగా ఎదిగింది అన్నారు. మోదీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉజ్వల, కిసాన్ సమ్మాన్ నిది, అయుస్మాన్ భారత్ వంటి పథకాలన్నీ అంత్యోదయ లక్ష్యంతోనే రూపుదిద్దుకున్నాయని తెలిపారు. జిల్లా టెలికాం అడ్వైజరీ కమిటీ సభ్యులు కుట్టుబోయిన బ్రహ్మానందం, జిల్లా ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ మాల్యాద్రి, జీఎస్‌టి మండలి సభ్యులు అమరా వెంకటసుబ్బారావు, ఎస్‌సి మోర్చా రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు పరుసు వెంకటేశ్వర్లు, కిసాన్‌మోర్చా రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ మర్రిబయిన అనిత,జిల్లా కార్యవర్గ సభ్యులు మద్దిశెట్టి నరేంద్ర, సాయిక్రిష్ణ పట్టణ ఉపాధ్యక్షులు దేసు ఆంజినేయులు, సుందరశెట్టి సుజి, చలువాది వెంకటేశ్వర్లు, పట్టణ ప్రధాన కార్యదర్శి గుడిపల్లి ప్రసన్నకుమార్, వాయిగండ్ల సుదీర్, కిసాన్‌మోర్చా పట్టణ అధ్యక్షులు బొట్లపాటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

విమానాశ్రయ భూముల్లో నాయ్యబద్దంగా వ్యవహరించాలి

కావలి, ఏప్రిల్ 6 ప్రభాతవార్త : విమానాశ్రయ భూముల్లో న్యాయబద్దంగా వ్యవహరించాలని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి తెలిపారు. ఈ సందర్బంగా సోమవారం మల్లి ఆధ్వర్యంలో ఆర్డీఓ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి అనంతరం ఆర్డీఓ ఎలిషాకు వినతిపత్రం అందజేసి మాట్లాడారు. విమానాశ్రయ భూముల్లో అవకతవకలు జరుగుతు న్నాయి. ఒకే సర్వేనెంబర్‌తో అనేక మందికి భూములున్నట్లు వస్తున్నారని తెలిపారు. సాదుమాలకొండయ్య భూమి 2ఎకరాలు ఉండగా ఇంటూరు శేషగిరిరావు పలువురికి భూములు అమ్ముకొని ఇవి మాభూములే అని కుమారుడు వస్తున్నాడని తెలిపారు. దీనిపై సమగ్ర విచారణ జరిపించాలని కోరారు. కేశవరపు కుమారమ్మ బోగోలు మండలం నాగులవరం గ్రామంలో భూమి ఉండగా ఆ భూమి పక్కన ఉన్న రైతు ఆక్రమించుకొన్నారని తెలిపారు. దళితులకు చెందిన భూములు సుమారు 30ఎకరాల వరకు ఆక్రమించుకొన్నారని తెలిపారు. నాగులవరం గ్రామంలో పేదల భూములకు దిక్కులేకుండా పోయిందని వీటిపై సమగ్ర విచారణ జరిపిచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్, కె.నరసింహారావు, కేశవరపు కుమారమ్మ, కొండమ్మ, సాదు ప్రసాద్ పాల్గొన్నారు.

గ్రీనెన్స్‌కి డుమ్మా కొడుతున్న అధికారులు

చేజర్ల ఏప్రిల్ 6 ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రతి సోమవారం నిర్వహించే గ్రీవెన్స్ కార్యక్రమానికి అధికారులు డుమ్మా కొడుతున్నారు. వెళ్లకపోతే ఏమౌతుందిలే ఏవరు ఏం చేస్తారులే. అన్న నిర్లక్ష్యంతో ఎగ్గోట్టడం పరిపా టిగా మారింది. రాష్ట్ర వ్యాప్తంగా ఎందరో లబ్దిదారులు సమస్యల పరిష్కార నిమిత్తం ఈ గ్రీవెన్స్‌సెల్ కార్యక్రమానికి అధికారులు తప్పనిసరిగా హాజరు కావాల్సి ఉంది. అధికారులు అర్జీలు స్వీకరించి సమస్యలను పరిష్కరించాలి ఇందులోభాగంగా చేజర్ల తహసిల్దారు కార్యాలయంలో నిర్వహిస్తున్న గ్రీవెన్స్ సెల్ కార్యక్రమానికి కొందరు అధికారులు సోమవారం గైరు హాజరు అయ్యారు. విద్యుత్‌శాఖ ఏఈ ,ఆర్‌డబ్ల్యూస్ ఏఇ వైద్యశాఖ కు సంబందించిన అధికారులు గ్రీవెన్స్ సెల్‌కు హాజరు కాకపోవడం గమనార్హం దీంతో అర్జీలతో ఈ గ్రీవెన్స్ సెల్‌కు హాజరైన ప్రజలు నిరుత్సాహంతో వెనుదిరిగారు. జిల్లా ఉన్నతాధికారులు ఈ గైరు హాజరు అయిన అధికారులు పనితీరు మార్చాల్సిన అవసరం ఎంతైనా ఉందని మండల ప్రజలు కోరుతున్నారు. ఈవిషయంపై తహసిల్దారు మస్తానయ్యను వివరణకోరగా మూడు శాఖల అధికారులు హాజరు కాకపోవడం వాస్తవమేనని తెలిపారు. వారిని నోటీసులు అందజేస్తామని వివరణ ఇచ్చారు.

దివ్యాంగుల కాలనీలో అక్రమణలను తొలగించాలి

కావలి, ఏప్రిల్ 6 ప్రభాతవార్త : కావలి ముసునూరు దివ్యాంగుల కాలనీలో అక్రమంగా ఆక్రమణలను చేపడుతున్న నిర్మాణాలను వెంటనే తొలగించి దివ్యాంగులకు న్యాయం చేయాలని దివ్యాంగుల కాలనీ అధ్యక్షులు, టిడిపి విభిన్న ప్రతిభావంతులు రాష్ట్ర ఉపాధ్యక్షులు మండవ వెంక్రటావు తెలిపారు. ఈ సందర్భంగా తహశీల్దార్ కార్యాలయం వద్ద మండవ వెంక్రటావు ఆధ్వర్యంలో దివ్యాంగులతో కలసి ఎండలో ప్లకార్డులతో దర్నా చేపట్టి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత రెండు నెలలుగా ముల్కారి శారద అనే ఆమె గుడిసివేసి ఆక్రమించుకోవడం జరిగిందన్నారు. ఈ విషయాన్ని తహశీల్దార్ దృష్టికి ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్ళడం జరిగిందన్నారు. ఈమెకు పలుమార్లు తహశీల్దార్ గుడిసెలను తొలగించాలని తెలిపినా పట్టించుకోకుండా మరింత జాగాను ఆక్రమించుకుంటున్నదన్నారు. ఈ ఆక్రమణలను తొలగించకుండా, శారదాపై చర్యలు తీసుకోకపోతే రాబోయే రోజుల్లో రిలేనిరాహారదీక్ష చేపట్టడం జరుగుతుందన్నారు. తహశీల్దార్ శ్రావన్‌కుమార్ వెంటనే స్పందించి ఆర్ఐని దివ్యాంగుల కాలనీకి పంపించి పరిశీలించమని ఆదేశాలు ఇచ్చారు. ఈకార్యక్రమంలో దివ్యాంగుల నేతలు మహబూబ్‌బాషా, శ్రీనివాస్, శైలేష, శంకర్, మరియమ్మ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

చెరువుకట్ట సంఘానికి నీటిసరఫరా చేయాలి

కావలి, ఏప్రిల్ 6 ప్రభాతవార్త :కావలి 36వ వార్డు చెరువుకట్ట సంఘానికి నీటిసరఫరా చేయాలని సోమవారం సిపిఎం పార్టీ ఆద్వర్యంలో మున్సిపల్ కమిషనర్ జి.శ్రావణ్‌కుమార్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. అనంతర ప్రజలు మాట్లాడుతూ మా సంఘంలో సుమారు 100 కుటుంబాలకు పైగా నివాసాలు ఉంటున్నామని ఉన్నవారంత పేదవారమేనని నిత్యం కూలిపనులు చేసుకొంటూ జీవిస్తున్నామన్నారు. నీటికోసం గతంలో చాలా ఇబ్బందులు ఎదుర్కొని చెరువు నీటిపై ఆధారపద్దామన్నారు. దీనిపై స్పందించిన అధికారులు ఏడాది క్రితం కొత్తగా పైపులైన్ వేసి నీటిసరఫరా చేపట్టారన్నారు. తిరిగి నాలుగు నెలల నుంచి నీటిసరఫరా ఆగిపోయిందన్నారు. ఈ విషయాన్ని మున్సిపల్ అధికారులకు తెలిపామని అయినా నీటిసరఫరా జరగలేదన్నారు. కమిషనర్ స్పందించి వెంటనే మా సంఘానికి నీటిసరఫరాను చేసి దాహార్తిని తీర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య, పట్టణ కమిటీ సభ్యులు, వై.క్రిష్ణ మోహన్, మేడ వెంకటేశ్వర్లు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

రొచ్చుగా మారిన బస్టాండ్

ఉదయగిరి, ఏప్రిల్ 6 ప్రభాతవార్త : తేలికపాటి వర్షానికే ఉదయగిరి పంచాయతీ బస్టాండ్ రొచ్చు రొచ్చుగా మారిపోయింది. ప్రయాణికులు నిలబడే పరిస్థితి కూడా లేకుండా పోయింది. గతంలో ఉదయగిరి పంచాయతీ బస్టాండ్ లో సిమెంట్ రోడ్లు వేసేటప్పుడు అవగాహన లేకుండా చేసిన నిర్మాణాల వలన ఈపరిస్థితి ఎదురేందని స్థానికు లు అంటున్నారు. వర్షం పడిన ప్రతిసారి ఈ సమ స్యఎదుర్కోవాల్సి వస్తుందని ఈ మురుగు సమ స్యకు శాశ్వత పరిష్కారం చూపాలను స్థానికులు కోరుతున్నారు. ఉదయగిరి పంచాయతీ బస్టాండ్ రొచ్చు రొచ్చుగా మారిపోయింది. ప్రయాణికులు నిలబడే పరిస్థితి కూడా లేకుండా పోయింది. గతంలో ఉదయగిరి పంచాయతీ బస్టాండ్‌లో సిమెంట్ రోడ్లు వేసేట వ్పుడు అవగాహన లేకుండా చేసినినిర్మాణాల వలన ఈపరిస్థితి ఎదురైందని స్తానికులు అంటున్నారు. వర్షం పడిన ప్రతి సారి ఈ సమస్య ఎదుర్కోవాల్సి వస్తుందని ఈ మురుగు సమస్యకు శాశ్వత పరిష్కారం స్థానికులు కోరుతున్నారు.

బిజెపి యువమోర్చా పట్టణ అధ్యక్షులుగా సిహెచ్ శివ నియామకం

గూడూరు, ఏఫ్రిల్ 6, ప్రభాతవార్త: బిజెపి పార్టీ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని సోమవారం నాడు గూడూరు బిజెపి పార్టీ కార్యాలయంలో గూడూరు పట్టణ యువ మోర్చా అధ్యక్షులుగా సిహెచ్ శివకుమార్ ని పట్టణ అధ్యక్షులు కాణిపాకం దయాకర్ నియమించారు. ఈ సందర్భంగా దయాకర్ మాట్లా డుతూ భారతీయ జనతా పార్టీ కోసం చాలా కాలంగా శివ కష్టపడ్డాడని అలాగే పార్టీ సిద్ధాంతాలను ఆశయాలను ముందుకు తీసుకెళ్తాడని గూడూరులో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని తెలిపారు. యువ మోర్చా అధ్యక్షులు శివకుమార్ మాట్లాడుతూ నా మీద నమ్మకంతో నాకు అప్పగించిన ప్రతి బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తానని పార్టీ బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని పార్టీ నాపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పనబాక కోటేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షులు పాపా రెడ్డి పురుషోత్తం రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు హారికట్ల బాలకృష్ణ నాయుడు, కటికాల సురేష్, గుమ్మడి శ్రీనివాసులు, పవన్, మణి, హరిప్రసాద్, పట్టణ కమిటీ సభ్యులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నూతన పార్సెల్ ప్యాకేజింగ్ యూనిట్ ప్రారంభం

గూడూరు, ఏఫ్రిల్ 6, ప్రభాతవార్త : గూడూరు డివిజన్ పరిధిలోని వినియోగదారులకు, వ్యాపారస్తులకు, విద్యార్థులకు మెరుగైన సేవలు అందించే లక్ష్యంతో గూడూరు ప్రధాన తపాలా కార్యాలయంలో నూతనంగా పార్సెల్ ప్యాకేజింగ్ యూనిట్ ఏర్పాటు చేసినట్లు గూడూరు డివిజన్ తపాలా శాఖ సూపరింటెండెంట్ ఎల్.వి.మురళి కుమార్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాధారణంగా వినియోగదారులు పార్సెల్స్ బుక్ చేసే సమయంలో ప్యాకింగ్ కోసం బయట ఎదుర్కొనే ఇబ్బందులను గమనించి, తపాలా శాఖ ఈ వినూత్న సదుపా యాన్ని అందుబాటులోకి తీసుకువచ్చిందన్నారు. గూడూరు డివిజన్ పరిధిలోని ప్రజలందరూ ఈ సరికొత్త సదుపాయాన్ని వినియోగించుకోవాలన్నారు. మరిన్ని వివరాల కోసం గూడూరు హెడ్ పోస్ట్ మాస్టర్, సమీప తపాలా కార్యాలయాన్ని సంప్రదించాలన్నారు.

కలెక్టరేట్‌లో కారుణ్య నియామకాలు

నెల్లూరు కలెక్టరేట్, ఏప్రిల్ 6, ప్రభాతవార్త : వీఆర్వో గ్రేడ్ 1గా విధులు నిర్వహిస్తూ మరణించిన షేక్. జాఫర్ కుమారుడు షేక్ యసిన్ బాబుకు కారుణ్య నియామకం కింద జూనియర్ అసిస్టెంట్‌గా రెవెన్యూ డిపార్ట్మెంట్ నకు కేటాయించిన ఉత్తర్వులను జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల కలెక్టర్ కార్యాలయంలోని తిక్కన ప్రాంగణంలో సోమవారం అందజేశారు. నియామక పత్రాలు అందజేస్తూ శుభాకాంక్షలు తెలిపారు. విధులు జాగరూకత వహించి, క్రమ పద్ధతిలో నియమ నిబంధనలతో పై అధికారులు ఆదేశాలను పాటించే విధంగా విధులు నిర్వహిస్తూ శాఖకు మంచి పేరు వచ్చేలా పనిచేయాలని సూచించారు.

గ్రీవెన్స్ డేలో ఫిర్యాదులు స్వీకరణ

నెల్లూరు క్రైమ్, ఏప్రిల్ 6, ప్రభాతవార్త : వినతులు పునరా వృతం కాకుండా, ప్రతి అర్జీని క్షుణ్ణం గా పరిశీలించి త్వరితగతిన పరిష్కరి ంచాలని జిల్లా ఎస్‌పి అజిత వేజెండ్ల ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పి అజిత ఆదేశాలతో అదనపు ఎస్‌పి (అడ్మిన్) సిహెచ్. సౌజన్య ఇతర అధికారుల సమక్షంలో నిర్వహించిన ప్రజా ఫిర్యా దుల పరిష్కార వేదిక కార్యక్రమంలో మొత్తం 135 ఫిర్యాదులు స్వీకరించారు. ప్రజా ఫిర్యాదుల పట్ల అలసత్వం ప్రదర్శించరాదని ఈ సందర్భంగా ఎస్పీ అధికారులను ఆదేశించారు. బాలాజీనగర్ స్టేషన్ పరిధిలో ఒక మహిళ తన కుమార్తె మరణంపై అనుమానాలు వ్యక్తం చేస్తూ, అల్లుడు కార్తీక్ డబ్బుల కోసం వేధింపులకు గురిచేసినట్టు ఫిర్యాదు చేశారు. ఇప్పటికే నమోదైన కేసుపై పూర్తి విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరారు. బాలాజీనగర్ స్టేషన్ పరిధిలో ఒక మహిళ తన భర్త అప్పుల కారణంగా ఆస్తి అమ్మాలని ఒత్తిడి చేస్తూ హింసిస్తున్నాడని, తన ప్రాణానికి ముప్పు ఉందని తెలిపారు. పొదలకూరు స్టేషన్ పరిధిలో ఒక మహిళ తన భర్త కనిపించడం లేదని, అతని ఆచూకీ కనుగొనాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్‌పి మాట్లాడుతూ వచ్చిన ప్రతి ఫిర్యాదుపై చట్టపరంగా విచారణ జరిపి బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అదనపు ఎస్‌పి (అడ్మిన్) సిహెచ్. సౌజన్య , ఎస్‌బి డీఎస్పీ శ్రీనివాసరావు, ఉమెన్ పీఎస్ డీఎస్పీ యు. సత్యనారాయణ, డిసిఆర్‌బి సీఐ రామారావు, మహిళా స్టేషన్ సీఐ సుబ్బారావు, కంట్రోల్ రూమ్ సీఐ భక్తవత్సల్ రెడ్డి, ఎస్‌బి 2 సీఐ శ్రీనివాస రెడ్డి, కంప్లైంట్ సెల్ సిబ్బంది పాల్గొన్నారు.

నేడు డయల్ యువర్ డీఎం



ఉదయగిరి, ఏప్రిల్ 6, ప్రభాతవార్త : ఉదయగిరితో పాటు పరిసర ప్రాంతాలకు ఉదయగిరి ఆర్టీసీ డిపో నుంచి తిరుగుతున్న ఆర్టీసీ బస్సులకు సంబంధించి లాజిస్టిక్ సేవలకు సంబంధించి ఇబ్బందులను తెలుసుకుని పరిష్కరించేందుకు మంగళవారం డయల్ యువర్ డీఎంకార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు డిపో మేనేజర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు ప్రయాణికులు తమ సమస్యలను నేరుగా ఫోన్ ద్వారా తెలియజేయవచ్చని ఆయన కోరారు. ఆర్టీసీ సేవలను మరింత మెరుగుపరిచేందుకు తమ విలువైన సలహాలను 9959225095 నంబరుకు ఫోన్ చేసి తెలియజేయాలని ఆయన కోరారు.

బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

తోటపల్లి గూడూరు, ఏప్రిల్ 6, ప్రభాతవార్త : మండలంలోని నరుకూరు, ముంగల దొరువు, పొట్లపూడి, ఈదూరు, వరిగొండ గ్రామాల్లో భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్బంగా సోమవారం పతాకావిష్కరణ కార్యక్ర మాలు నిర్వహించారు.జిల్లా ఉపాధ్యక్షులు మొద్దు శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీ బీజేపీ అని పేర్కొన్నారు. 1980లో అటల్ బిహారీ వాజ్పాయ్, ఎల్.కే. అద్వానీ, మురళీ మనోహర్ జోషి పార్టీని స్థాపించారని, మొదట్లో కేవలం ఇద్దరు సభ్యులతో ప్రారంభమైన పార్టీ దేశవ్యాప్తంగా విస్తరించిందన్నారు. తరువాత ఎల్.కే. అద్వానీ రథయాత్రతో పార్టీకి విశేష ఆదరణ లభించిందని తెలిపారు. ప్రస్తుతం ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో బీజేపీ మరింత బలపడిందని, వరుసగా మూడుసార్లు ప్రధాని పదవి చేపట్టి దేశ అభివృద్ధికి కృషి చేస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా గ్రామాల్లో నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని పార్టీ జెండాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు పర్వతాల అనిల్, జిల్లా ఉపాధ్యక్షులు మొద్దు శ్రీనివాసులు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వేర్లపాలెం శ్రీనివాసులు రెడ్డి, జిల్లా కార్యదర్శి తుళ్లూరు జనార్ధన్, సీనియర్ నాయకులు అగస్త రెడ్డి, దయాకర్ రెడ్డి, కామిరెడ్డి వెంకు రెడ్డి, మండల ఉపాధ్యక్షులు ఏటూరి విజయ్ కుమార్,ప్రధాన కార్యదర్శి దాసరి హేమంత్ కుమార్, ట్రెజరర్ దాసరి గోపాల్, మాజీ జిల్లా ఉపాధ్యక్షులు చిట్టేటి రవిచంద్ర, ముంగళ దొరువు సర్పంచ్ కవిత, ఎస్సీ మోర్చా అధ్యక్షులు అనుపల్లి ప్రణయ్ మహిళా మోర్చా అధ్యక్షురాలు నేతగాని పద్మమ్మ, యువ మోర్చా అధ్యక్షులు పామంజి శ్రీను, కిసాన్ మోర్చా అధ్యక్షులు ప్రసన్నకుమార్ రెడ్డి, ఇరగరాజు బొజ్జన్న, మోహన్, కే సుదాకర్ తదితరులు పాల్గొన్నారు.

భారతీయ జనతాపార్టీ 47వ ఆవిర్భావ దినోత్సవం కార్యక్రమం

ఉదయగిరి, ఏప్రిల్ 6, ప్రభాతవార్త : ఉదయగిరి మండలపరిధిలో సోమవారం మన ఊరు మన జెండా ఉదయగిరి మండలంలోఉదయగిరి బస్టాం డ్ సెంటర్ నందు భారతాయ జనతా పార్టీ 47వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జరిగింది అదే విధంగా కొండాయపాలెం పంచాయతీ గంగిరెడ్డిపల్లి సెంటర్‌లో 47వ వార్షికోత్సవ ఎండా ఆవిష్కరణ జరిగింది. అదే విధంగా అప్ప సముద్రం గ్రామ పంచాయతీలో రచ్చబండ దగ్గర 47వ వార్షికో త్సవం జెండా ఆవిష్కరణ జరిగింది. ఈ జెండా ఆధారంగా క్యూఆర్ కోడ్ విధానం కొత్తగా జాతీయపార్టీ అమలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షురాలు పి.విజయలక్ష్మీ, మండల ఇన్‌చార్జి జిల్లా ఉపాధ్యక్షురాలు శివ పార్వతి, జిల్లా కార్యవర్గ సభ్యులు మన్నేటి శ్రీనివాసులురెడ్డి, ఉదయగిరి నియోజకవర్గ సోషల్ మీడియాప్రముఖ పి.నారాయణరెడ్డి, మండలప్రధాన కార్యదర్శి మాధవరెడ్డి, మండల బీజేవైఎంఅధ్యక్షుడు మొక్క అకిల్, జిల్లా బీజేవైఎం కార్యవర్గ సభ్యులు అంబటి వల్లభ మండల ఉపాధ్యక్షురాలు శశిరేఖ రాము తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా 46వ భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

వెంకటాచలం ఏప్రిల్ 6 ప్రభాతవార్త: 46వ భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు వెంకటాచలం మండలంలోని నిడిగుంటపాలెం గ్రామంలో మండల అధ్యక్షులు అసనాపురం శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జండా కార్యక్రమం నిర్వహించి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కిసాన్ మోర్చా అధ్యక్షులు తిరకాల మోహన్ రావు పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశంలో యుద్ధం జరుగుతున్న భారతదేశానికి ఎలాంటి సమస్య లేకుండా గ్యాస్, పెట్రోలియం, నిత్యావసర సరుకులు, ఇబ్బంది లేకుండా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సమకూర్చటం జరిగిందన్నారు. నిరంతరం దేశ ప్రజల అభివృద్ధి దేంగా మోడీ పనిచేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో భాగ్యప్ప సీనియర్ నాయకులు సాంగ్ నీటి సంఘ అధ్యక్షులు కుంచ శ్రీనివాస్ యాదవ్, అల్లూరి ప్రసాద్ నాయుడు, రవీంద్ర రెడ్డి,సుబ్రమణ్యం రెడ్డి, గుత్తల నరేష్, శ్రీహరి, మహేష్, ఏడుకొండలు, తదితరులు పాల్గొన్నారు

వరిగొండలో మెడికల్ శిబిరం నిర్వహణ

తోటపల్లి గూడూరు, ఏప్రిల్ 6, ప్రభాతవార్త : మండలంలోని వరిగొండ పంచాయితీ పరిధిలో ఉన్న గమళ్ల పాలెం గ్రామంలో సోమవారం గ్రామీణ ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని మెడికల్ శిబిరం నిర్వహించారు. గ్రామాల్లోని ప్రజలు ఆరోగ్యంగా ఉండాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రత్యేకంగా ఇలాంటి శిబిరాలను ఏర్పాటు చేస్తోందని వరిగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ రాధిక తెలిపారు. ఈ శిబిరంలో గర్భిణులు, బాలింతలు, వృద్ధులకు ప్రాధాన్యత ఇచ్చి వైద్య పరీక్షలు నిర్వహించారు. సుమారు 50 మందికి వివిధ రకాల వ్యాధులపై పరీక్షలు చేసి, అవసరమైన చికిత్స అందించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. గ్రామస్తులు ఈ శిబిరానికి విశేషంగా హాజరై వైద్య సేవలను పొందారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది అంకమ్మ, కావ్యలత, రజని కుమారి, ఖాజా మస్తాన్‌తో పాటు ఆశా కార్యకర్తలు పాల్గొని శిబిరాన్ని విజయవంతం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇటువంటి శిబిరాలు తరచుగా నిర్వహించడం ద్వారా ప్రజల ఆరోగ్యం మెరుగుపడుతుందని వైద్య సిబ్బంది పేర్కొన్నారు.

ఎస్టీకాలనీవాసుల సమస్యలపై కెవిపిఎస్ ఆధ్వర్యంలో ర్యాలీ

ఆత్మకూరు,ఏప్రిల్6,ప్రభాతవార్త: ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని 2వ వార్డులోని వెంక్రటావుపల్లి ఎస్టీ కాలనీ వాసులకు ఇళ్ళస్థలాలు, స్మశాన వాటిక ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఎం పార్టీ, కెవిపిఎస్ నాయకులు సోమవారం ర్యాలీ నిర్వహించారు. అనంతరం తహసిల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈకార్యక్రమాన్ని కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు ఆత్మకూరు నాగయ్య, సిపిఎం పట్టణ కార్యదర్శి డేవిడ్ రాజ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. వారు మాట్లాడుతూ ఎస్టీ కుటుంబాలు ఇళ్ళులేక పూరి గుడిసెల్లో నివసిస్తూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే వారికి ఇళ్ళ స్థలాలు మంజూరు చేయాలన్నారు. ఎస్టీ కాలనీవాసులకు స్మశాన వాటిక కూడా లేకపోవడంతో మరింత ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తహసిల్దార్ పద్మజకు వివరించారు. స్పందించిన తహసిల్దార్ సమస్యను పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. సిఐటియు రాష్ట్ర నాయకులు జి.శివప్రసాద్, సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు నాగేంద్ర, ఎస్టీ కాలనీవాసులు పాల్గొన్నారు.

ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవం

ఆత్మకూరు,ఏప్రిల్6,ప్రభాతవార్త: ఆత్మకూరు పట్టణంలోని పంట వీధిలో భారతీయ జనతాపార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను బిజెపి నాయకులు సోమవారం ఘనంగానిర్వహించారు. ఈసం దర్భంగా వారు నూతన జెండాను ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు బిజెపి ఆవిష్కరణ గురించి, నేటి దేశ పరిస్థితుల గురించి , పార్టీ అభివృద్ధి గురించి మాట్లాడారు. ఈకార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సాహో ఫౌండేషన్ వారిచే కుట్టు మిషన్ పంపిణీ

మర్రిపాడు, ఏప్రిల్6, ప్రభాతవార్త:మర్రిపాడుమండలంలోని నంద వరం ఆదర్శ పాఠశాలలో ఇంటర్మీడియట్ చదువుతున్న నసీమ అంజూమ్ తండ్రిని కోల్పోయి ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొం టున్నామని , తన తల్లికి కుట్టుమిషన్ అందించి ఉపాది కల్పించా ల్సి ందిగా సాహో ఫౌండేషన్ వారిని సంప్రదించగా సాహో ఫౌండేషన్ వ్యవస్థాపకుడు పడచల నాగేశ్వరరావు స్పందించి వారి తల్లి మొబీన్‌కు కుట్టుమిషన్ అందజేశారు.సాహో ఫౌండేషన్ సభ్యులు జొన్నా సత్యనారాయణ, కర్యావుల రమణయ్య, కలిశెట్టి రాజేంద్రకుమార్ తదితరులు పాల్గొన్నారు.

బోగోలులో బిజెపి వ్యవస్థాపక దినోత్సవం

బిట్రగుంట ఏప్రిల్ 6 ప్రభాతవార్త : బోగోలు మండలంలో మండల అధ్యక్షులు వీరాల శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుండ్లపల్లి భరత్ కుమార్, ఓ బి సి జిల్లా ఉపాధ్యక్షుడు నూకసాని శ్రీనివాస్ యాదవ్ మహిళ మండల అధ్యక్షురాలు రాజ్యలక్ష్మి మాజీ మండల అధ్యక్షులు గుర్రం వెంకటేశ్వర్లు మాజీ జిల్లా ఎస్టి మోర్చాకార్య దర్శి సముద్రాల వెంకటేశ్వర్లు మాజీఎస్టీ మోర్చా కార్యదర్శి ఆవుల అరుణ్ కుమార్ మండల ప్రధాన కార్యదర్శి ఇర్ల వెంకటరమణ మండల యువమోర్చా అధ్యక్షులు రాచూరి కిషోర్ మండల ట్రెజరర్ పసుపులేటి సూర్యపి సురేష్, బాలు నాయుడు, మండల కార్యదర్శి సుధాకర్, సునీల్,నారాయణ రాజు వర్ధన్,సునీల్, వంశి, ఇతర సీనియర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు పార్టీ పతాక ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు

మరియమ్మకు నివాళులు అర్పించిన ఎమ్మెల్యే

బిట్రగుంట, ఏప్రిల్ 6, ప్రభాతవార్త : బోగోలు మండలం కొత్తూరు గ్రామానికి చెందిన జర్నలిస్ట్ సతీమణి ఎస్. మరియమ్మ మృతి చెందిన విషయం తెలుసుకున్న కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి సోమవారం వారి నివాసానికి చేరుకొని ఆమె పార్థీవ దేహాన్ని దర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆమె కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో బోగోలు మండల టిడిపి అధ్యక్షులు మాలేపాటి నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి లేల్లపల్లి సుధీర్, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, పాత్రికేయులు, తదితరులు పాల్గొన్నారు.

బిజెపి ఆవిర్భావ దినోత్సవం

- నూతన జెండా ఆవిష్కర

నెల్లూరు కలెక్టరేట్, ఏప్రిల్ 6, ప్రభాతవార్త : బిజెపి 47వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆచార్య వీధిలోని కలెక్టర్ ఆఫీస్ సెంటర్లో బిజెపి జెండాను ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర నేత మిడతల రమేష్ మాట్లాడుతూ కొన్ని వందల మంది బలిదానాలతో, కార్యకర్తల జీవితాల త్యాగాలతో బిజెపి ఆవిర్భవించిందని తెలిపారు. ఈ దేశ జాతీయ భద్రత కోసం. దేశంలో పేదరికం రూపుమాపడం కోసం బిజెపి ఆవిర్భవించింది. అవినీతి రహిత పాలన ఒకవైపు నిరుపేదలైన లబ్ధిదారుల అవసరాలు తీర్చేందుకు ఒకవైపు బిజెపి ప్రభుత్వం కృషి చేస్తుందని రమేష్ తెలిపారు. ప్రతి కార్యకర్త ఒక మోడీ సైనికుడిలా ఈ రాష్ట్రంలో బిజెపిని బలమైన శక్తిగా రూపొందించేందుకు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అల్లూరు నాగేంద్ర సింగ్, బి ఎస్ రంగరాజన్, నరాల సుబ్బారెడ్డి, నాగలక్ష్మి సృజన. పల్నాటి సూర్యనారాయణ పద్మ. మురగ నరేష్, చంద్ర, వీర రాఘవులు, ఏవి సుబ్బయ్య, టి శ్రీనివాసులు, అభిషేక్ జైన్, గిరి కుమార్ గౌడ్, సమాధి శ్రీనివాసులు, పలనాటి సూర్యనారాయణ, కే శివకుమార్, వి చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు. పాల్గొన్నారు.

డిమాండ్ల సాధనకై కలెక్టరేట్ ఎదుట రిలే నిరాహార దీక్ష

నెల్లూరు కలెక్టరేట్, ఏప్రిల్ 6, ప్రభాతవార్త : బీసీలకు సంబంధించి న్యాయమైన డిమాండ్ల సాధనకై భారత చైతన్య యువజన పార్టీ (బీసీవై) జాతీయ అధ్యక్షులు బోడె రామచంద్ర యాదవ్ ఈ నెల 11వ తేదీ ఆమరణ నిరాహారదీక్ష చేపట్టబోతున్న నేపథ్యంలో ఆయనకు మద్దతుగా ఆ పార్టీ జిల్లా శాఖ ప్రతినిధులు బుధవారపు బాలాజీ నేతృత్వంలో సోమవారం కలెక్టరేట్ వద్ద రిలే నిరాహార దీక్షలకు పూనుకున్నారు. బీసీ సంఘాలు, బీసీ ఉద్యోగ సంఘాలు, కుల సంఘాలు అన్ని వర్గాల మద్దతుతో ఈ నెల 9వ తేదీ వరకు ఈరిలే నిరాహార దీక్షలు కొనసాగించనున్నట్టు బుధవారపు బాలాజీ ఈ సందర్భంగా తెలిపారు. సమస్యలు పరిష్కారం అయ్యేవరకు బీసీవై పార్టీ ఉద్యమం కొనసాగిస్తుందని బీసీలకు సంబంధించిన 5 డిమాండ్ల సాధన కోసం బీసీవై పార్టీ జాతీయ అధ్యక్షులు బోడె రామచంద్ర యాదవ్ ఈ నెల 11న జ్యోతిరావు పూలే జయంతి నాడు మంగళగిరిలోని కేంద్ర కార్యాలయంలో ఆభరణ నిరాహారదీక్షకు పూనుకుంటున్నాడన్నారు. ఫిబ్రవరి 22వ తేదీ బీసీ సింహగర్జనని ఒక భారీ బహిరంగ సభను మంగళగిరిలో లక్షల మందితో బోడె రామచంద్ర యాదవ్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సభలో బీసీలకు సంబంధించి ఐదు డిమాండ్లు ప్రభుత్వానికి ప్రతిపాదించడం జరిగిందన్నారు. ఐదు బీసీ డిమాండ్లు ప్రభుత్వం మార్చి 31వ తేదీ లోపల ప్రకటన చేయాలని డిమాండ్ చేసినా ప్రభుత్వం ఎటువంటి ప్రకటన చేయలేదన్నారు. ఈ నేపథ్యంలోని తమ పార్టీ అధ్యక్షులు ఆమరణ నిరాహారదీక్ష చేన్నారని దానికి ముందస్తుగా ఈ రిలే నిరాహార దీక్షలు జిల్లాలో నాలుగు రోజులఏటు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పీఏసీ సభ్యులు ఎస్ ఎస్ యాదవ్, డాక్టర్ గుంజి నరసింహారావు, స్టేట్ పొలిటికల్ ఎగ్జిక్యూటివ్ సభ్యులు సోమ గోపాల్, వేల్పుల రామ్మోహన్, నక్క దినేష్, బీసీవై పార్టీ జిల్లా యూత్ కన్వీనర్ పామూరు హరినాథ్, రాష్ట్ర యూత్ కో కన్వీనర్ లీలా కృష్ణ యాదవ్, సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఉల్లిపాయల శంకరయ్య, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పలమ మాల శ్రీహరి, ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి బొమ్మి కిషోర్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు సమాధి శ్రీనివాస్ యాదవ్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి పెరుమాళ్ళ పద్మజా యాదవ్, రజక సంఘం నాయకులు, విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు, పద్మశాలి సంఘం నాయకులు, కర్పూర ఠాగూర్, సంఘ నాయకులు, మేదర సంఘ నాయకులు పాల్గొన్నారు.



వరిగొండలో ప్రభుత్వ భూములు స్వాహా

తోటపల్లి గూడూరు, ఏప్రిల్ 6, ప్రభాతవార్త : మండలంలోని వరిగొండ పంచాయతీ పరిధిలో ప్రభుత్వ భూములపై కబ్జాల దందా రోజురోజుకూ పెరుగుతూ ఆందోళన కలిగిస్తోంది. గమల్లపాలెం పోర్టు సిటీ లేఔట్ సమీపంలోని ఎల్లవ కాలవకు చెందిన ఖాళీ ప్రభుత్వ స్థలాన్ని లక్ష్యంగా చేసుకుని కొంత మంది కబ్జాదారులు ప్రహరీ గోడ నిర్మాణం ప్రారంభించడం పరిస్థితి తీవ్రతను బయటపెడుతోంది. గతంలో గ్రామస్థుల ఫిర్యాదుల మేరకు వీఆర్వో, పంచాయతీ అధికారులు పనులు నిలిపివేసినా, భూముల ధరలు పెరగడంతో మళ్లీ అక్రమాలు పునరావృతమవుతున్నాయి. ప్రస్తుతం ఈ ప్రాంతంలో ఒక్క అంకణం ధర లక్షా ఇరవై వేల వరకు పలుకుతుండగా, సుమారు 50 లక్షల విలువైన ప్రభుత్వ భూమిని యథేచ్ఛగా ఆక్రమించి అమ్మకాలకు సిద్ధం చేస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. అధికారుల నిర్లక్ష్యం కారణంగానే కబ్జాదారులు మరింతగా దూకుడుగా వ్యవహరిస్తున్నారని గ్రామస్థులు మండిపడుతున్నారు. ప్రభుత్వ భూములు కాపాడాల్సిన బాధ్యత ఉన్నవారు స్పందించకపోతే భవిష్యత్తులో గ్రామానికి తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని వారు హెచ్చరిస్తున్నారు. ఈ నేపథ్యంలో శ్రీ జ్వాలాముఖి ఆలయ మాజీ చైర్మన్ కోసూరు రవీంద్రయ్య మీడియా సమావేశంలో ఘాటుగా స్పందిస్తూ, ప్రభుత్వ భూములను అడ్డగోలుగా స్వాహా చేస్తూ లక్షల్లో దందా సాగిస్తున్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే భావితరాలకు ఒక్క సెంటు భూమి కూడా మిగలదు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం జరిగిన గ్రీవెన్స్ డే సందర్భంగా తహసీల్దార్ సుధీర్‌కు గ్రామస్థులు వినతిపత్రం అందజేసి, కబ్జాలను వెంటనే అరికట్టి ప్రభుత్వ స్థలాలను కాపాడాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కోసూరు కిషోర్, రామారావు, శ్రీనివాసులు, వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకార గ్రామ కాపులకు ఆహ్వానం

తోటపల్లి గూడూరు, ఏప్రిల్ 6, ప్రభాతవార్త : దక్షిణ తీర జిల్లాల్లో చేపల వేటలో ఏర్పడుతున్న భయాందోళనల నేపథ్యంలో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇతర ప్రాంతాల పడవలు ఆంధ్రప్రదేశ్ సముద్ర జలాల్లోకి చొరబడుతున్న పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని, మత్స్యకారుల భద్రతకు ప్రత్యేక చర్యలు చేపట్టింది. దీనిలో భాగంగా, అధిక వేగంతో నడిచే 650 హెచ్‌పి శక్తిగల నాలుగు లోతైన సముద్రపు పడవలను సమకూర్చాలని నిర్ణయించింది. ఈ పడవల ద్వారా సంబంధిత జిల్లాల మత్స్యకారుల ఆధ్వర్యంలో సముద్ర గస్తీ నిర్వహించి అక్రమ కార్యకలాపాలను అరికట్టే చర్యలు తీసుకోనున్నారు. ఈ మేరకు నెల్లూరు, తిరుపతి జిల్లాల పరిపాలనాధికారులకు ఆదేశాలు జారీ అయ్యాయి. ఈ అంశంపై నాలుగు జిల్లాలకు చెందిన మత్స్యకార గ్రామ కాపుల అభిప్రాయాలను సేకరించేందుకు సమావేశం ఏర్పాటు చేశారు. నెల్లూరు, తిరుపతి, ప్రకాశం, బాపట్ల జిల్లాలకు చెందిన మొత్తం 164 గ్రామాల కాపులు ఈ సమావేశానికి ఆహ్వానించబడ్డారు. ఈ సమావేశం 9వ తేదీ ఉదయం 11 గంటలకు నెల్లూరు పట్టణంలోని సభాభ వనంలో జరుగనుంది. కాబట్టి తోటపల్లి గూడూరు మండలానికి చెందిన మత్స్యకార గ్రామ కాపులు తప్పనిసరిగా హాజరై, పడవల కొనుగోలు, నిర్వహణ, మరమ్మత్తులు తదితర అంశాలపై తమ అభిప్రాయాలను తెలియజేయాలని అధికారులు కోరుతున్నారు. దీర్ఘకాలంగా ఎదుర్కొంటున్న సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా మత్స్య శాఖ సంయుక్త సంచాలకులు కే శాంతి సూచించారు.

గృహగణన పర్యవేక్షకుల సమావేశం

మర్రిపాడు, ఏప్రిల్6, ప్రభాతవార్త: మర్రిపాడు మండల తహసిల్దార్ కార్యాలయంలో సోమవారం గృహగణన పర్యవేక్షకులతో తహసిల్దార్ బి.అనిల్‌కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత ప్రభుత్వం చేపట్టేబోయే జనగణన-2027సంబంధించి గృహాల గణన 2026 కార్యక్రమాన్ని మే1నుండి 31వ తేదీ వరకు నిర్వహిస్తామని, ఈగణనలో నియమించిన గణ కులతో ప్రతి గృహం, ప్రతి కుటుంబాన్ని గణన చేస్తారన్నారు. మర్రిపాడు మండలంలో గృహ గణనచేసేందుకు మండలంలోని అన్ని సచివాలయాల సిబ్బందిని గణకులుగా , మండలస్థాయి అధికారులను పర్యవేక్షకులుగా నియమించామన్నారు. ఈ గణనను మూడు రోజులపాటు 9 నుంచి 11వ తేదీవ రకు మొదటిబ్యాచ్, 15నుంచి17వరకు రెండవబ్యాచ్, 21నుండి 23వరకు 3 బ్యాచ్‌కు నందవరం మోడల్ స్కూల్లో శిక్షణా తరగతులు నిర్వహిస్తామన్నారు. కావున మండల ప్రజలందరూ గృహ గణకులకు సహకరించాలని తహసిల్దార్ అనిల్ కుమార్ యాదవ్ తెలిపారు. సచివాలయ సిబ్బంది, మండల స్థాయి అధికారులు , తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కేశవరంలో జలధార కార్యక్రమం ప్రారంభం

కోట, ఏప్రిల్ 6 ప్రభాతవార్త : కోట మండలం కేశవరంలోని చెరువులోని సోమవారం జలధార కార్యక్రమాన్ని కోట మండల నీటిపారుదల శాఖ ఇంజనీర్ ఎస్.మునితర్నం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జలధార కార్యక్రమం ద్వారా ప్రభుత్వం చెరువు అభివృద్ధికి శ్రీకారం చుట్టిందన్నారు. సాగునీటి కాలువలు అభివృద్ధి చేయడం, పంటల సాగుకి నీటి ఇబ్బంది లేకుండా చేయడమే జలధార ప్రధాన ఉద్దేశమన్నారు. ఇంకుడు గుంతల ద్వారా భూగర్భ జలాలను పెంచాలన్నారు. రైతుల నుంచి వినతి పత్రాను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో సాగునీటి సంఘం అధ్యక్షులు బాబు, రైతులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

నల్లబ్యాడ్జిలతో పశువైద్యాధికారుల నిరసన

కోట, ఏప్రిల్ 6 ప్రభాతవార్త : ప్రభుత్వం పశువైద్యాధికారులకు సంరక్షణ కల్పించాలని కోట మండల పశువైద్యాధికారులు సోమవారం నల్లబ్యాడ్జిలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. విద్యానగర్‌లోని పశువైద్యశాల ఎదుట ఉద్యోగులు నల్ల బ్యాడ్జిలు ధరించి మాట్లాడారు. పశువైద్యాధికారులు డాక్టర్ సమీక్షరెడ్డి, డాక్టర్ విశ్వన్‌ల మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు. పశువైద్యాధికారి సిరాజ్‌ఖాన్ మాట్లాడుతూ పశువైద్యాధికారులకు సరైన సంరక్షణ లేని కారణంగా ఇద్దరు డాక్టర్లు మృతిచెందారని చెప్పారు. కర్ణాటకలోని గుర్రానికి చికిత్స అందిస్తున్న సమయంలో మహిళా డాక్టర్‌ను గుర్రం కింద పడేసి తొక్కేసిందన్నారు. ఇలా విధి నిర్వహణలో మరో డాక్టర్ కూడా మృతిచెందారని చెప్పారు. ప్రభుత్వం పశువైద్యాధికారులకు సంరక్షణ కల్పించాలని కోరారు.

సంగమేశ్వరస్వామి ఆలయంలో వైభవంగా ధ్వజారోహణ

కోట, ఏప్రిల్ 6 ప్రభాతవార్త : కోట మండలం గూడలి గ్రామంలోని శ్రీకామాక్షి సమేత సంగమే శ్వర స్వామి ఆలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా రెండవ రోజు సోమవారం అర్చక బృందం శాస్త్రోక్తంగా స్వామివారికి మహాన్యాస రుద్రాభిషేకం నిర్వహించారు. మంత్రోచ్చరణల మధ్య అభిషేక క్రతువు భక్తిశ్రద్ధలతో పూర్తి చేశారు. అనంతరం ధ్వజారోహణ కార్యక్రమాన్ని వేదపండితులు అత్యంత నిష్టతో పూర్తి చేశారు. కొడి వస్త్రాలు సమర్పించి పురవీధుల్లో స్వామివారిని బాణా సంచా వేడుకలు, తప్పెట్లతో ఊరేగించారు. ధ్వజారోహణ కార్యక్రమాన్ని తిలకించేందుకు భక్తులు తరలి వచ్చారు. ఆలయ నిర్వాహకులు పల్లెముల్లు వెంకటకృష్ణారెడ్డి, ఆలయ ఇఒ పెంచలవరప్రసాద్ పర్యవేక్షించారు.

జలభద్రతకు జైత్రయాత్ర !

100 రోజుల ప్రణాళిక శ్రీకారం

కోట, ఏప్రిల్ 6ప్రభాతవార్త : భూగర్భ ఉపరితల మట్టం పెంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం నీటి భద్రతకు సాగునీటి సంఘాల బాధ్యత పేరిట ప్రత్యేక కార్యక్రమం చేపడుతోంది. దీనికి వంద రోజుల పాటు సుదీర్ఘ కార్యాచరణను ప్రకటించింది. నీటి ఎద్దడిని నివారించడంతో పాటు రాబోయే వర్షాకాలం నాటికి ప్రతి నీటి చుక్కను ఒడిచిపట్టడమే దీని ఉద్దేశ్యం తాత్కాలిక ఉపశమనం కోసం కాకుండా శాశ్వత పరిష్కారం దిశా అడుగులు వేస్తోంది. ఇదీ విషయం:జిల్లాలో సాగునీటి చెరువులు, పంచాయతీరాజ్‌వి కలిపి దాదాపు రెండువేల చెరువులున్నాయి. నాలుగు దశల్లో ఈ బృహత్తర కార్యక్రమాన్ని ప్రభుత్వం అత్యంత పారదర్శకంగా కాల పరిమితితో అమలు చేయనుంది. చెరువుల పునరుద్ధరణ కింద పూడికతీత పనులు చేపట్టి నిల్వ సామర్థ్యాన్ని పెంచడం, చెరువులకు నీటని చేరవేసే కాలువును శుభ్రంగా చేసి అడ్డంకుల తొలగించడం, వాగులు, వంకలపై చెక్‌డ్యాంల మరమ్మతులు, కొత్తగా నిర్మాణాలు చేపట్టడం ,కాలువలు, వాగులను చెరువులకు అనుసంధానించడం, వంటి పనులు చేపడతారు. కోట మండలంలో 44 చెరువులు ఉన్నాయి. నాలుగు దశల్లో అమలు :ఈ నెల 6 నుంచి పది రోజుల పాటు క్షేత్ర స్థాయిలో అవసరమైన పనులు గుర్తిస్తారు. తదుపరి 5రోజుల్లో పాలనాపరమైన అనుమతులు మంజారు చేస్తారు. కీలకమైన 80 రోజుల్లో పనుల యుద్ధ ప్రాతిపదికన సాగుతాయి. లోతుగా ఉన్న భూగర్భ జల మట్టాన్ని భూమి ఉపరితలం నుంచి 3..6 మీటర్ల లోపునకు తీసుకురావాలని ప్రభుత్వ లక్ష్యంగా పెట్టుకుంది. కనీసం ఒక మీటరు మేర నీటి మట్టం పెంచడం తక్షణ కర్తవ్యంగా ఉంది. నిర్వహణ:పర్యేవేక్షణ ఈపనుల్లో ఎక్కడా అవినీతికి తావులేకుండా జలవనురుల సమాచార, నిర్వహణ (డబ్ల్యూ ఆర్ఐఎంఎస్) అనే సాంకేతిక వ్యవస్థ ద్వారా పర్యేవేక్షిస్తారు. ప్రతి పనిని యాప్‌లో నమోదు చేయాల్సి ఉంటుంది. రాష్ట్ర స్థాయి నుంచి గ్రామ స్థాయి వరకు నాలుగు అంచెల కమిటీలు పనుల పురోగతిని పది రోజులకు ఓ సారి సమీక్షిస్తారు. కేవలం ప్రభుత్వ కార్యక్రమంలా కాకుండా జన చైతన్య యాత్రగా సాగాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ మేరకు జిల్లా యంత్రాంగం చర్యలు చేపట్టంది. అక్షయపాత్ర లాంటి ఈ పథకం విజయవంతమైతే సాగు, తాగునీటి కష్టాలకు తెరపడనుంది.

సాగునీటి పొదుపు విషయములోసాగు నీటి సంఘాలదే కీలక పాత్ర

బిట్రగుంట ఏప్రిల్ 6 ప్రభాతవార్త : సాగునీరు పొదుపు, భూగర్భ జలాల అభివృద్ధి వంటి విషయాల్లో సాగునీటి సంఘాలది కీలక పాత్ర అని కావలి ఎమ్మెల్యే దగు మాటి వెంకట కృష్ణారెడ్డి చెప్పారు బోగోలు మండలం కడనూతల గ్రామంలో సోమవారం నీటి భద్రత సాగునీటి సంఘాల పాత్ర అనే అంశం పైన 100 రోజుల కార్యాచరణ కార్యక్రమం పై జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భావితరాలకు నీటి కొరత లేకుండా చుక్క నీరు వృధా కాకుండా తగిన ప్రణాళికల రూపొందించి అమలు చేయాలని సూచించారు. అదేవిధంగా చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందేలా చూడాలని వేసవిలో పంటలు పూర్తయిన సందర్భంగా కాలవలు పూడికలు తీసి నార్లు పోసుకునే లోగా సాగునీటిని అందించాల్సిన బాధ్యత నీటి సంఘాల పైన ఉందన్నారు. కావలి నియోజకవర్గం లో ప్రభుత్వం రూపొందించిన 100 రోజుల కార్యక్రమాన్ని తొలిసారిగా బోగోలు మండలం ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం సాగునీటి సంఘాల అధ్యక్షులతో సమావేశమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శ్రీనివాసుల రెడ్డి ఎంపీడీవో సుబ్రహ్మణ్యం మండల టిడిపి కన్వీనర్ ఎం నాగేశ్వరరావు, ఇరిగేషన్ అధికారులు సాగునీటి సంఘాల అధ్యక్షులు రైతులు పాల్గొన్నారు.

ప్రజా వేదికలో సమస్యలు వెల్లువ

కొడవలూరు, ఏప్రిల్ 6, ప్రభాతవార్త : మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజలు హాజరై తమ అభివృద్ధి సంబంధిత సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు త్రాగునీరు, మౌలిక వసతుల మెరుగుదలపై వినతులు సమర్పించారు. పింఛన్ల అంశాలపైనా అభ్యర్థనలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఎంపీడీవో వెంకట సుబ్బారావు మాట్లాడుతూ అందిన అర్జీలను పరిశీలించి సంబంధిత శాఖలతో సమన్వయం చేసి త్వరితగతిన పరిష్కరిస్తామని తెలిపారు. కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.

ప్రతి అర్జీ పై త్వరితగతిన చర్యలు తీసుకుంటాం : తహశీల్దార్

కొడవలూరు, ఏప్రిల్ 6, ప్రభాతవార్త : మండలంలో వివిధ సమస్యల పరిష్కారానికి సోమవారం నిర్వహించిన ప్రజా వేదిక పరిష్కారం కార్యక్రమానికి ప్రజలు హాజరై తమ సమస్యలను అర్జీల రూపంలో సమర్పించారు. గ్రామాల నుంచి వచ్చిన బాధితులు భూమి వివాదాలు, పట్టాదారు పాస్బుక్స్, వారసత్వ నమోదు తదితర సమస్యలను తహశీల్దార్ కె. స్ఫూర్తి రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. తమకు న్యాయం చేయాలని కోరుతూ వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా స్పందించిన తహశీల్దార్ కె. స్ఫూర్తి రెడ్డి, ప్రజల సమస్యలను ప్రాధాన్యంగా తీసుకుని త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. సంబంధిత గ్రామ రెవెన్యూ అధికారులకు ఇప్పటికే సూచనలు ఇచ్చామని, ప్రతి అర్జీని పరిశీలించి న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ సారంగపాణి, ఏఎస్ఓ గాయత్రి, ఆర్ఐ హైమావతి, సూపరింటెండెంట్ రాంప్రసాద్, మండల విద్యాశాఖ అధికారిని వసంతకుమారి, ఐసిడిఎస్ సూపర్వైజర్ నాగభూషణమ్మ, సీనియర్, జూనియర్ అసిస్టెంట్లు మస్తాన్ బాబు, అశ్విన్, ప్రసన్నతో పాటు వీఆర్వోలు పాల్గొన్నారు.

తహసిల్దార్ బాధ్యతలపై అభినందనలు వెల్లువ

కొడవలూరు, ఏప్రిల్ 6, ప్రభాతవార్త : గ్రామ సర్పంచుల పదవీకాలం ముగియడంతో జిల్లా అధికారులు పంచాయతీలకు ప్రత్యేక అధికారులను నియమించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో కొడవలూరు మండల తహసిల్దార్ కె. స్ఫూర్తి రెడ్డిని నార్త్ రాజుపాలెం, గుండాలమ్మపాలెం, బసవాయపాలెం గ్రామపంచాయతీల ప్రత్యేక అధికారిగా నియమించారు. సోమవారం గుండా లమ్మపాలెం, బసవాయపాలెం పంచాయతీల బాధ్యతలను ఆమె స్వీకరించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు, రాష్ట్ర ఆగ్రనై జింగ్ సెక్రటరీ జీవన్ శేఖర్ రెడ్డి, కోటంరెడ్డి అమరేందర్ రెడ్డి, మాజీ సర్పంచులు తహసిల్దార్ను శాలువాలతో సన్మానించి అభినందనలు తెలిపారు. అనంతరం గ్రామాల అభివృద్ధి, మౌలిక వసతుల మెరుగుదలపై కొద్దిసేపు చర్చించారు. ప్రజల సమస్యలను ప్రాధాన్యతగా పరిష్కరించి గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తామని తహసిల్దార్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు నసీమా, నాగ వేణు, వీఆర్వో ఎస్ కే.బాబు మరియు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

నీటి భద్రత 100 రోజుల కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

వెంకటాచలం ఏప్రిల్ 6 ప్రభాతవార్త: నీటి భద్రత సాగునీటి సంఘాల బాధ్యత 100 రోజుల కార్యక్రమాన్ని సర్వేపల్లి శాసనసభ్యులు సోమి రెడ్డి చంద్రమోహన్ రెడ్డి సోమవారం ప్రారంభించారు. పది రోజుల్లో పనులు గుర్తింపు ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. ఏప్రిల్ 15 నుంచి 20వ తేదీలకు పనులు ఆమోద ముద్ర లభిస్తుంది అన్నారు. ఏప్రిల్ 21 నుంచి పనులు ప్రారంభించి 80 రోజులు రేపు పనులు పూర్తి చేయాలన్నారు. అన్ని చెరువులు పునరుద్దీకరణ, లీడర్ కాలువకు మరమ్మత్తులు, చెరువులకు నీటి కాలువలనుసంధానం, వరద నీటికి సంబంధించిన పనులు, పనిచేసే దగ్గర ప్రతి ఒక్కరు జిపిఎస్ లొకేషన్‌తో ఫోటోలుతీయాలి. వైసీపీ హయాంలో పనులు చేయకుండానే కోట్ల రూపాయల బిల్లులు స్వాహా చేశారన్నారు. కూటమి పనులు అలాంటి వాటికి ఆస్కారం లేకుండా ఉందన్నారు. పనులు పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన నాణ్యత ప్రమాణాలు పాటించుకున్న వారిపై చట్టపరమైన చర్యలు తప్పని హెచ్చరించారు. కూటమి వ్యవసాయానికి రైతుకు మేలు జరుగుతుందన్నారు. సాగునీటి సంఘ అధ్యక్షుడు రైతులు అందరు కలుసుకొని గ్రామాలకు అవసరమైన పనులు ఎంచుకొని పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండంలోని టిడిపి నాయకులు సాగునీటి సంఘం అధ్యక్షులు ఇరిగేషన్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు

పార్లమెంట్ గ్రీన్ సిగ్నల్.. విడవలూరులో భారీ ర్యాలీ

విడవలూరు, ఏప్రిల్ 6ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అమరావతిని ఏకైక రాజధానిగా గుర్తిస్తూ పార్లమెంట్‌లో బిల్లు ఆమోదం పొందిన నేపథ్యంలో కోవూరు నియోజకవర్గంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా విడవలూరు మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీతో పాటు కూటమి పార్టీల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు .కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పిలుపు మేరకు నిర్వహించిన ఈ ర్యాలీలో నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. "అమరావతి మన రాజధాని - అమరావతి మన భవిష్యత్తు" అంటూ నినాదాలతో గ్రామ వీధులు మార్మోగాయి. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. అమరావతికి చట్టబద్ధత కల్పించడంలో కీలక పాత్ర పోషించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే కేంద్రంలో ఉన్న ప్రధాని నరేంద్ర మోడీ, హోం మంత్రి అమిత్ షా లకు ధన్యవాదాలు తెలిపారు. అమరావతి ఐదు కోట్ల ఆంధ్రుల కలల రాజధాని అని, దీని అభివృద్ధిని ఎవరూ అడ్డుకోలేరని వారు స్పష్టం చేశారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం అమరావతి నిర్మాణం కీలకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఈస్టర్ ఛానల్ డిస్ట్రిబ్యూట్ కమిటీ చైర్మన్ పాశం శ్రీహరి రెడ్డి, మండల ఇన్చార్జి అడపాల శ్రీధర్ రెడ్డి, అధ్యక్షులు ఏటూరు శ్రీహరి రెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ పుండ్ల అచ్యుత్ రెడ్డి, ఐ టి డి పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సత్య వోలు, సత్యం రెడ్డి, బెజవాడ గోవర్ధన్ రెడ్డి, చెముకుల కృష్ణ చైతన్య, శ్రీనివాసులు, ఏగూరు చంద్రారెడ్డి, ఏసోబు, బెల్లంకొండ శ్రీధర్, రావిళ్ళ మల్లికార్జున్, కుడుముల మల్లికార్జున్, ముద్దులూరు రాజయ్య, కామేశ్వరమ్మ, ఎస్ కే రఫీ, ఇమామ్ భాష మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధల నడుమ శ్రీ కామాక్షి సమేత సంగమేశ్వరుని ద్వజారోహణం

సంగం ఏప్రిల్ 6 ప్రభాతవార్త మండలకేంద్రమైన సంగంలోని శ్రీ కామాక్షి సమేత సంగమేశ్వరుని బ్రహోత్మవాలు ప్రారంభోత్సవం సందర్భంగా సోమవారం రాత్రి స్వామి వారి ద్వజారోహణం అత్యంత భక్తి శ్రద్దల నడుమ నిర్వహించారు. ముక్కోటి దేవతలను ఆహ్వానిస్తు ద్వజపతం ఎగుర వేశారు. అర్చకులు ప్రసాదంగా భక్తులకు కొడి ముద్ద అందజేశారు. ద్వజారోహణ కార్యక్రమాన్ని తిలకించేందుకు భక్తులు పెద్దఎత్తున తరలివచ్చారు.

ఘనంగా 46వ భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం

పొదలకూరు, ఏప్రిల్ 6, ప్రభాతవార్త మండలంలోని పొదలకూరు బస్టాండ్ నందు, బిరదవోలు గ్రామంలో బిజెపి జెండా ఆవిష్కరణ చేసి 36వ భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు తిరకాల మోహనబాబు, మండల అధ్యక్షులు పూల ప్రశాంత్, మండల ఉపాధ్యక్షులు రాచపూటి ధనుంజయ్ రావు, చొప్ప వెంకటేశ్వర్లు, మండల ప్రధాన కార్యదర్శి అక్కేం జనార్ధన్ రెడ్డి, మండల కార్యదర్శి దబ్బుగుంట అంకయ్య, వేణుగోపాల్ నాయుడు, వెంకటేశ్వర్లు సీనియర్ నాయకులు చింతగింజల సుబ్రహ్మణ్యం సంఘన పెంచల్ రెడ్డి ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు చిదదల రంగారావు కిసాన్ మోర్చా జడ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

మద్దాలి ట్రస్ట్‌చే పేద కుటుంబానికి ఆర్థిక సహాయం

కోట, ఏప్రిల్ 6 ప్రభాతవార్త : కోట పంచాయతీ పరిధిలోని గమల్లపాళెంలో నివాసం ఉంటున్న రమణమ్మ ఇటివల మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న మద్దాలి చారిటిబుల్ ట్రస్ట్ ప్రతినిధులు ఆకుటుంబాన్ని పరామర్శించి ట్రస్ట్ తరపున 5000 వేల నగదును అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ ప్రతినిధులు మాట్లాడుతూ మద్దాలి సర్వోత్తమ రెడ్డి ఆధ్వర్యంలో 2026జనవరి నుంచి సేవే లక్ష్యంగా ఈ ట్రస్ట్ ప్రారంభించినట్లు పేర్కొన్నారు. పంచాయతీ పరిధిలో ఎవరైనా పేద కుటుంబాలల్లో వ్యక్తి చనిపోతే ఆకుటుంబానికి తక్షణమే సహాయం కింది రూ ఐదు వేలరూపాయాలను సహాయం అందజేయడం జరుగుతు ఒదన్నా రు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ప్రతినిధులు తీగల సురేష్‌బాబు, తూపిలిరాధకృష్ణారెడ్డి, అనిల్, తదితరులు పాల్గొన్నారు.



గ్రామ పంచాయితీ కార్యాలయము -నేలటూరు

ముత్తుకూరు మండలం, శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా.

ఆర్.ఓ.సి.నెం.01/2026 తేది: 07.04.2026

టెండర్ ప్రకటన

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, ముత్తుకూరు మండలం, నేలటూరు గ్రామ పంచాయితీకి 2026-2027 సంవత్సరమునకు ఈ క్రింది షెడ్యూలులో తెలిపిన ప్రకారం నేలటూరు గ్రామ పంచాయితీ కార్యాలయం నందు పంచాయితీ అభివృద్ధి అధికారిగారిచే గాని లేదా వారి అనుమతి పొందిన వారిచే గాని సీల్డ్ టెండర్లు తేది. 15.04.2026న బుధవారం ఉదయం గం॥ 10.00 నుండి మధ్యాహ్నం గం॥ 1.00 వరకు స్వీకరించబడును. మరియు అదేరోజు మధ్యాహ్నం గం॥ 3.00 లకు హాజరైన టెండరుదారుల సమక్షంలో సీల్డ్ టెండర్‌లు తెరవబడును. టెండరు దాఖలు చేయువారు క్రింది తెలిపిన విధంగా ధరావత్తు చెల్లించి పాల్గొనవలెను. ధరావత్తు చెల్లించని టెండరు అంగీకరించబడదు.

షెడ్యూలు

వ.నెం.	టెండర్ వివరములు	ధరావత్తు
1	2026-27 ఆర్థిక సంవత్సరమునకు ప్రజారోగ్య పారిశుధ్య సామాను దఫాలు వారీగా సరఫరా	రూ.500
2	2026-27 ఆర్థిక సంవత్సరమునకు వీధి దీపాల విడి భాగాలు సరఫరా చేయుట	రూ.500
3	2026-27 ఆర్థిక సంవత్సరానికి వీధులు శుభ్రం చేయుటకు స్వీపర్లు-3 ముగ్గురు, CPWS స్కీమ్-త్రాగునీరు సరఫరా, RO ప్లాంట్ నిర్వహణకు పంపు ఆపరేటర్లు-(7) ఏడుగురు, పారిశుధ్య వాహనం నిర్వహణకు డ్రైవర్-1 ఒకరు, మరియు ఎలక్ట్రీషియన్-1 ఒకరు, మొత్తం 12 మందిని కాంట్రాక్ట్ పద్ధతిన సరఫరా చేయుట (GOMS No:551)	రూ.5000

సం/- చల్లా ప్రసాద్ రెడ్డి, పంచాయితీ అభివృద్ధి అధికారి, నేలటూరు

విపిఆర్ జన్మదినం పురస్కరించుకొని అట్టహాసంగా ప్రారంభమైన క్రికెట్ టోర్నమెంట్స్

- క్రీడా జ్యోతి వెలిగించి క్రీడలను ప్రారంభించిన ఏఎస్పి సౌజన్య

బుచ్చి ఏప్రిల్ 6 ప్రభాతవార్త నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి జన్మదినం పురస్కరించుకొని విపిఆర్ పౌండేషన్ ఆధ్వర్యంలో డాక్టర్ అర్జున్‌రెడ్డి యూత్ ఆధ్వర్యంలో దామరమడుగు గ్రామంలో పార్లమెంటరీ నియోజకర్గ స్దాయి మెగా క్రికెట్ టోర్నమెంట్స్ సోమవారం ఘనంగా ప్రారంభం అయ్యాయి. ఈ క్రీడలను ఏఎస్పి సౌజన్య,రూరల్ డిఎస్‌పి శ్రీనివాసరావు జ్యోతిని వెలగించి ప్రారంభించారు. ముందుగా జాతీయ జెండాను,క్రీడా జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఏఎస్‌పి సౌజన్య బ్యాటింగ్ చేసి క్రీడాకారులలో ఉత్సాహాన్ని నింపారు.ఈ సందర్భంగా జరిగిన సభలో అడిషనల్ ఎస్‌పి సౌజన్య మాట్లాడుతు క్రీడలు శారీరక దృడత్వానికి కాకుండా యువత సన్మార్గంలో నడిచేందుకు తోడ్పడతాయని అన్నారు. గ్రామీణ క్రీడాకారుల్లో క్రీడా స్పూర్తిని నింపేలా క్రీడలను ప్రోత్సహిస్తున్న ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డికి, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి విపిఆర్ పౌండేషన్ సేవలను ఆమె కొనియాడారు. అనంతరం రూరల్ డిఎస్‌పి జి .శ్రీనివాసరావు మాట్లాడుతు విపిఆర్ పౌండేషన్ వారు ఈ క్రీడలను ప్రోత్సహించడం అభినందనీయమని అన్నారు. ఇటు వంటి క్రీడల వల్ల యుతలో క్రీడల పట్ల ఆసక్తి పెరుగుతుందని తద్వారా వారిలో ఒక లక్ష్యం ఏర్పడుతుందని చెప్పారు. ఈకార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు కోడూరు కమలాకర్‌రెడ్డి, దువ్వూరు కళ్యాణ్‌రెడ్డి, ఛైర్‌పర్సన్ మోర్ల సుప్రజా మురళీ, బుచ్చిరెడ్డిపాళెం మండలం రూరల్ అద్యక్షులు బెజవాడ జగదీష్, టౌన్ అద్యక్షులు గుత్తా శ్రీనివాసులు, జొన్నవాడ దేవస్దానం మాజీ ఛైర్మన్ పుట్టా సుబ్రమణ్యంనాయుడు, రూరల్ బ్యాంకు అద్యక్షులు ఏటూరు శివరామకృష్ణారెడ్డి, బుచ్చి నగర్ వైస్ ఛైర్‌పర్సన్ పఠాన్ నస్రీన్, కౌన్సిలర్ పుట్టా లక్ష్మీ కాంతమ్మ, మైనార్టీనాయకురాలు షేక్, ఫర్వీనా ,మైనార్టీనాయకులు పఠాన్ మహబూభాషా, క్లష్టర్ ఇంఛార్జి విజం రామానాయుడు, రాష్ట్ర చేనేత సంఘం నాయకులు కె.వి శేషయ్య, నీటి సంఘం అద్యక్షులు బత్తల హరికృష్ణా, కౌన్సిలర్ రాచూరు సత్యనారాయణ , సీనియర్ నాయకులు టంగుటూరు మల్లికార్జునరెడ్డి ,మౌళి,మహేంద్ర, పలువురు టిడిపినాయకులు పాల్గొన్నారు.

వాడవాడలా కమలం జెండా రెపరెపలు

పార్టీ భారతీయ జనతా పార్టీ - శీపారెడ్డి వంశీధర్‌రెడ్డి

నెల్లూరు అగ్రికల్చర్, ఏప్రిల్ 6, ప్రభాతవార్త ప్రజల సంక్షేమం కోసం నిరంతరం శ్రమించే పార్టీ కార్యకర్తలకు తగిన గుర్తింపు నిచ్చే పార్టీ భారతీయ జనతా పార్టీ అని బీజేపీ జిల్లా అధ్యక్షులు శీపారెడ్డి వంశీధర్‌రెడ్డి అన్నారు. సోమవారం నెల్లూరులోని భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యాలయంలో పార్టీ 46 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మన ఊరు మన జెండా కార్యక్రమంలో భాగంగా జిల్లా అధ్యక్షులు శీపారెడ్డి వంశీధర్‌రెడ్డి పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నేడు పార్టీ 46వ ఆవిర్భావ దినోత్సవాన్ని దేశమంతటావేడుకగా జరుపుకుంటున్నామని అన్నారు. ఈ సందర్భంగా జిల్లాలోని ప్రముఖ నాయకులకును గుర్తు చేసుకుంటూ వారి త్యాగాల కృషితో భారతాయ జనతా పార్టీ మూడవ సారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిందని, ఇండియా ఫస్ట్ అనే నినాదంతో మన పార్టీ ఎల్లప్పుడూ సమాజ సేవలో ముందు ఉంటుందని గుర్తు చేశారు. క్షేత్ర స్థాయిలో ప్రపంచంలోనే ఎక్కువ కార్యకర్తలు ఉన్న పార్టీగా భారతీయ జనతా పార్టీ గుర్తింపు పొందిందని ప్రజల సంక్షేమం కోసం నిరంతరం శ్రమిస్తుందని తెలియజేస్తూ నెల్లూరు నగరంలోని వివిధ ప్రాంతాలలో పార్టీ జెండాలను ఆవిష్కరించడం జరిగిందన్నారు. నేడు కొత్తూరు వేదాయపాలెం ఆర్టీసీ బస్టాండ్ చిన్న బజార్, అల్లీపురం, కిసాన్ నగర్, కలెక్టర్ ఆఫీస్ సెంటర్, వెంకటేశ్వరపురం, బాలాజీ నగర్, స్టోన్ హౌస్ పేట, జిల్లాలోని అన్ని మండలాల్లో పార్టీ పతాక ఆవిష్కరణలు జరిగాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.సురేందర్‌రెడ్డి, అధికార ప్రతినిధి కర్నాటి ఆంజనేయరెడ్డి, సీనియర్ నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆటిజం అవగాహన- సమాజానికి ఒక బాధ్యత

- మెడికవర్ హాస్పిటల్ న్యూరోసర్జన్ డాక్టర్ దినేష్

నెల్లూరు, ఏప్రిల్ 6,ప్రభాతవార్త-వైద్యం ఆటిజం అనేది ఒక న్యూరో డెవలప్‌మెంట్ డిసార్డర్. ఇది పిల్లల మెదడు అభివృద్ధిని ప్రభావితం చేస్తుంది. పిల్లలు మాట్లాడటం, ఇతరులతో కలిసిమెలిసి ఉండటం, భావోద్వేగాలను వ్యక్తపరచడం వంటి విషయాల్లో కొంత వెనుకబడవచ్చు. ఆటిజం అనేది విభిన్న లక్షణాలతో కనిపించే ఒక పరిస్థితి. ప్రతి పిల్లలో లక్షణాలు వేరువేరుగా ఉండవచ్చు.

లక్షణాలు: మాట్లాడటంలో ఆలస్యం, కన్ను కలుపకపోవడం, పేరు పిలిచినా స్పందించకపోవడం, ఇతరులతో ఆడుకోవడానికి ఆసక్తి లేకపోవడం, ఆటిజం ఎందుకు వస్తుందో పూర్తిగా తెలియదు. కానీ జన్యు కారణాలు, గర్భధారణ సమయంలో పరిస్థితులు, మెదడు అభివృద్ధి లోపాలు వంటి అంశాలు కారణమై ఉండవచ్చు. పిల్లల్లో ఈ లక్షణాలు కనిపిస్తే ఆలస్యం చేయకుండా నిపుణుడిని సంప్రదించాలి. ప్రారంభ దశలో గుర్తిస్తే చికిత్స, థెరపీ ద్వారా మంచి అభివృద్ధి సాధ్యమవుతుంది. ఆటిజం పూర్తిగా నయం అయ్యే వ్యాధి కాదు, కానీ సరైన థెరపీ, స్పీచ్ థెరపీ, బిహేవియరల్ థెరపీ ద్వారా పిల్లలు సాధారణ జీవితానికి దగ్గరగా ఉండగలరు. ఆటిజం ఉన్న పిల్లలను అర్థం చేసుకోవడం, వారికి ప్రేమ, సహనం ఇవ్వడం చాలా ముఖ్యం. వారిని తక్కువగా చూడకుండా ప్రోత్సహించడం మనందరి బాధ్యత. ఆటిజం గురించి అవగాహన పెంచడం ద్వారా పిల్లలకు మంచి భవిష్యత్తు ఇవ్వవచ్చు. ప్రతి తల్లిదండ్రి, ఉపాధ్యాయుడు, సమాజం ఈ విషయంపై జాగ్రత్తగా ఉండాలి.

ఆర్డీఓ ఎలిషాను కలిసిన కావలి టిడిపి నేతలు

కావలి, ఏప్రిల్ 6 ప్రభాతవార్త : కావలి రెవెన్యూ డివిజనల్ అధికారిగా ఎలిషా ఇటీవల బాధ్యతలు చేపట్టిన సందర్భంగా పట్టణ టిడిపి అధ్యక్షులు గుత్తికొండ కిషోర్‌బాబు, ప్రధాన కార్యదర్శి జ్యోతిబా బురావు, నియోకవర్గం ఎస్‌సిసెల్ అధ్యక్షులు దా పూరి దేవకుమార్, ఏరియా వైద్యశాల అభివృద్ధి కమి టీ సభ్యులు చవల రామక్రిష్ణులు ఆయనను మర్యా దపూర్వకంగా సోమవారం కలిసి శాలువాలతో ఘ నంగా సత్కరించి స్వీట్లు అందజేశారు. ఈ సంద ర్భంగా పలు విషయాలను చర్చించడం జరిగింది.

ఘనంగా శ్రీశాలివాహన పాఠశాల వార్షికోత్సవం

కావలి, ఏప్రిల్ 6 ప్రభాతవార్త : స్థానిక వైకుంఠపురంలో శ్రీశాలివాహన ఇంగ్లీష్‌మీడియం పాఠశాల వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఎమ్మెల్యేకు పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థుల క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. భవిష్యత్తులో భాద్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థుల చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని అలరింపచేశారు. ఇందులో ప్రతిభ కనపరచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానంచేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, స్థానిక నాయకులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

రైతును నష్టపరిచిన అకాల వర్షం

ఉదయగిరి, ఏప్రిల్ 6 ప్రభాతవార్త పంట చేతికొచ్చే తరుణంలో అకాల వర్షం రూపంలో రైతు నెత్తి మీద పిడుగు పడింది. ఆదివారం రాత్రి కురిసిన గాలి వాన బీభత్సానికి వరి పంట మొత్తం నేల వాలి పోయింది. మామిడి తోటలో బొప్పాయి తోటలు పూర్తిగా ధ్వంసం అయ్యాయి. బత్తాయి పిందెలు సైతం రాలిపోయాయి. వస్తే అనావృష్టి, లేకపోతే అతివృష్టి అన్న విధంగా ఉదయగిరి రైతు పరిస్థితి ఏర్పడిందని 15 రోజుల్లో వరి కోతలు ఉన్నాయనగా అకాల వర్షం వచ్చి తమ ఆరుగాలం కష్టాన్ని పూర్తిగా నాశనం చేసిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

కొండేపాటి గంగాప్రసాద్‌కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన జలీల్ అహ్మద్

పండగలా జన్మదిన వేడుకలు

కోట, ఏప్రిల్ 6 ప్రభాతవార్త ప్రముఖ పారిశ్రామికవేత్త కొండేపాటి గంగాప్రసాద్ జన్మదినాన్ని పురస్కరించుకుని జిల్లా తెలుగుదేశం పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ జలీల్ అహ్మద్ సోమవారం సూళ్లూరుపేటలోని ఆయన నివాసంలో కలుసుకుని శుభాకాంక్షలు తెలియజేశారు. గజమాల వేసి తన అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా జలీల్ అహ్మద్ మాట్లాడుతూ గంగాప్రసాద్ సమాజానికి అందించిన సేవలను కొనియాడారు. పారిశ్రామిక రంగంలో ఆయన చూపుతున్న మార్గదర్శకత్వం అందరికీ స్ఫూర్తిదాయ కమ

న్నారు. గంగాప్రసాద్ నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని, భవిష్యత్‌లో మరెన్నో సేవా కార్యక్రమాలు చేపట్టాలని జలీల్ అహ్మద్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ వేడుకల్లో నెల్లూరుపల్లి కొత్తపాలెం జలసంఘం అధ్యక్షుడు నెల్లూరు మోహన్‌రెడ్డి, కోట మండల టిడిపి అధ్యక్షుడు పలగాటి భాస్కర్‌రెడ్డి, మధుయాదవ్, ఎఎంసి ఛైర్‌పర్సన్ ప్రమీల, పాదర్తి కోటేశ్వరరెడ్డి, నౌషాద్, ఎంపిటిసిలు షంషుద్దిన్, దారా సురేష్, మండల ప్రధాన కార్యదర్శి తిరుమలశెట్టి కోటేశ్వరరావు, కేశవరం టిడిపి నాయకులు కోటి, కోట మండలంలోని టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నెల్లూరులో రొయ్యల వ్యాధి పరిశీలనకు నమూనాల సేకరణ

తోటపల్లి గూడూరు, ఏప్రిల్ 6, ప్రభాతవార్త జల జంతువులలో వ్యాధులను ముందుగానే గుర్తించి నివారణ చర్యలు చేపట్టే లక్ష్యంతో జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక పరిశీలన కార్యక్రమం విజయవంతంగా నిర్వహించినట్లు మత్స్యశాఖ సంయుక్త సంచాలకులు డా. కే శాంతి తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా సోమవారం తోటపల్లి గూడూరు మండలంలోని వరకపూడి, అనంతరం గ్రామాలు, ఇందుకూరుపేట మండలంలోని మైపాడు గ్రామాల్లో ఫీల్డ్ బృందాలు పర్యటించాయి. అక్కడ ఆక్వాకల్చర్ సాగు ప్రాంతాలలో యాదృచ్ఛికంగా రొయ్యల నమూనాలను సేకరించి వ్యాధి నిర్ధారణ కోసం పంపించారు. ఈ పరిశీలన కార్యక్రమం సంబంధిత ఉన్నతాధికారుల మార్గదర్శకత్వంలో నిర్వహించబడిందని, జిల్లాలోని మత్స్య శాఖ అధికారులు, సాంకేతిక సిబ్బంది సమన్వయంతో ఈ కార్యక్రమం సజావుగా సాగిందని తెలిపారు. స్థానిక స్థాయిలో అధికారులు రైతులకు అవసరమైన సూచనలు అందిస్తూ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. సేకరించిన నమూనాల విశ్లేషణ ద్వారా రొయ్యలలో వ్యాధుల ఉనికిని గుర్తించి ముందస్తు హెచ్చరికలు జారీ చేయడం, రైతులకు తగిన సూచనలు అందించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని డా. కే శాంతి వివరించారు. ఈ చర్యల ద్వారా ఆక్వాకల్చర్ రంగంలో సుస్థిర అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. మండల మత్స్య శాఖ అధికారి ఏడీ చాంద్ భాషా మాట్లాడుతూ ఈ పరిశీలన కార్యక్రమం రైతులకు ఎంతో ఉపయోగకరమని, వ్యాధులను ప్రారంభ దశలోనే గుర్తించడం వల్ల నష్టాలను తగ్గించుకోవచ్చని పేర్కొన్నారు. రైతులు అధికారుల సూచనలు పాటిస్తూ జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన కోరారు.

బోడుపాడులో బిజెపి పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

చేజర్ల ఏప్రిల్ 6 ప్రభాతవార్త చేజర్ల మండలంలోని బోడుపాడు గ్రామంలో 46వ భారతీయ జనతాపార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వడ్డెర అబివృద్ధి సంక్షేమ డైరక్టర్ బి .కృష్ణయ్య సొంత గ్రామమైన బోడుపాడులో బిజెపి చేజర్ల మండల అద్యక్షులు గుండాల విజయబాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో భారతీయ జనతాపార్టీ జెండాను నెల్లూరు జిల్లా బిజెపి యువమోర్చ అధ్యక్షులు భరత్‌కుమార్‌రెడ్డి జెండా ఎగురవేయడం జరిగింది. అనంతరం బత్తల కృష్ణయ్య మాట్లాడుతు బిజెపి వరుసగా మూడు సార్లు దేశంలో వరుసగా ప్రధానమంత్రి నరేంద్రమోడీ భారతదేశాంను అభివృద్ది పథంలో నడిపిస్తు భారతదేశాన్ని ప్రపంచ దేశాల్లో గొప్ప ఆర్ధిక శక్తి దేశంగా మలుస్తున్న ప్రధానమంత్రి , ఆయన అడుగు జాడల్లో బిజెపి పార్టీ నాయకులు,కార్యకర్తలు అందరు నడిచి 2029లో జరిగే ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్‌లో బిజెపి అధికారంలోకి వచ్చే విధంగా కృషి చేయాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బిజెపి అద్యక్షులు నాయకత్వంలో మనమందరం పనిచేయా లని కోరారు.ఈకార్యక్రమంలో బిజెపి కిసాన్ మోర్చ రాష్ట్ర నాయకులు కుంకు బాలయ్య నాయుడు బిజెపి స్టేట్ కౌన్సిలర్ దాసరి హజరత్తయ్య, బిజెపి కిసాన్ మోర్చ జిల్లా ఉపాధ్యాక్షులు జగ్గారెడ్డి , బిజెపి యువమోర్చ కోశాధికారి కె భద్రయ్య, బిజెపి దళితమోర్చ జిల్లా ఉపాధ్యాక్షులు పొట్టేళ్ళ కోటేశ్వరరావు, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి యానాద్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు తెల్లపాటి వెంకట రామానాయుడు,రమేష్, బిజెపి చేజర్ల మండల నాయకులు పాల్గొన్నారు.

గిట్టుబాటు ధర కల్పించాలంటూ అధికారికి బీజేపీ నాయకుల వినతి



ఉదయగిరి, ఏప్రిల్ 6, ప్రభాతవార్త భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ పిలుపు మేరకు జిల్లా అధ్యక్షులు సిపారెడ్డి వంశీధర్‌రెడ్డి ఆదేశం మేరకు జిల్లాలో గత కొన్ని నెలలుగా ప్రతి సోమవారం జనతా వారధి అని పేరుతో ప్రజా సమస్యల మీద భారతీయ జనతా పార్టీ వినూత్న రీతిలో ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లే కార్యక్ర మంలో భాగంగా సోమవారం ఉదయగిరి మండలం అగ్రికల్చర్ ఏడీ చెన్నారెడ్డికి గిట్టుబాటు ధర కల్పిం చాలంటూ వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతు నాయకులు కేశవ నారాయణ, మండల ప్రధాన కార్యదర్శులు మాధవరెడ్డి, హరి, బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీనివాసరెడ్డి నారాయణరెడ్డి పాల్గొన్నారు.

జడ్జిగా నియమితులైన సత్యధనుషను సత్కరించిన అమర దంపతులు

కావలి, ఏప్రిల్ 6 ప్రభాతవార్త : కావలి బృందావనం హౌసింగ్ కాలనీకి చెందిన దరశి శ్యాంప్రసాద్,వనజ దంపతుల కుమార్తె దరిశి వెంకట సత్యదనుష న్యాయవ్యవస్థలో ఏపి జూనియర్ సివిల్‌జడ్జిగా ఎంపికైన సందర్భంగా స్థానిక శ్రీవాసవి కన్య కాపరమేశ్వరి దేవస్థానం ఉపాధ్యక్షులు అమర వేదగిరి సుబ్బరాయుడు గుప్త, రాష్ట్ర ఆర్యవైశ్య వేల్ఫేర్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ మాజీ డైరక్టర్ అమర విజయలక్ష్మి దంపతుల ఆధ్వర్యంలో సోమవారం సత్య దనుషను శాలువాలతో ఘనంగా సత్కరించడం జరిగింది. ఈసందర్భంగా అమర వేదగిరి సుబ్బరాయుడు గుప్త మాట్లాడతూ ఆమె కఠోర శ్రమ, పట్టుదల, అంకితభావం, తల్లిదండ్రుల ప్రోత్సాహం తన ప్రతిభకు నిదర్శనమని తెలిపారు. నీతినిజాయితీతో న్యాయంగా ప్రజలకు సేవచేస్తూ ఉన్నత శిఖరాలను అదిరోహించాలని కోరారు. పట్టణ ఆర్యవైశ్యలకు మంచిపేరు ప్రఖ్యాతలు తీసుకువచ్చినందుకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హోమియా వైద్యులు, వింత క్రిష్ణారెడ్డి, చీదళ్ళ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

పోతిరెడ్డి పాలెం వద్ద కారు బోల్తా

కోవూరు,ఏప్రిల్ 6, ప్రభాతవార్త కోవూరు పోతిరెడ్డి పాలెం పంచాయతీ 14 గదులు వద్ద బాంబే హైవే పై రోడ్డు ప్రమాదం జరిగింది బుచ్చి వైపు నుండి నెల్లూరు వైపు వెళ్తున్న కారు టైర్ పంచర్ కావడంతో అదుపుతప్పిముందు వెళ్తున్న కారుని చెట్లు ఢీకొని పిల్టీలు కట్టి బోల్తా పడింది, ఈ ప్రమాదంలో ఎవరికి ఎలాంటి గాయాలు కాకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు, బోల్తా పడ్డ కారులోని వారిని స్థాని కులు బయటికి తీసే రక్షించారు,పామూరు నుండి ఓ ఫ్యామిలీ నెల్లూరుకు వస్తున్న సమయంలో మార్గమధ్యంలో ప్రమాదం చోటుచేసుకుంది, రెండు కారులోని వారు క్షేమంగా బయటపడ్డారు

47వ భారతీయ జనతా పార్టీ ఆవిష్కరణ దినోత్సవం

కోవూరు,ఏప్రిల్ 6, ప్రభాతవార్త మండల అధ్యక్షులు పోలిశెట్టి సు బ్బారావు ఆధ్వర్యంలో తాలూకా ఆఫీస్ సెంటర్ నందు జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. 1951లో శ్యాం ప్రసాద్ ముఖర్జీ జన సంఘం స్థాపించి తర్వాత 1980 సంవత్స రంలో భారతీయ జనతా పార్టీగా ఏప్రిల్ 6వ తారీఖున అవతరించింది ఈ సందర్భంగా శ్యాం ప్రసాద్ ముకర్జీ ఆశయ సాధన కోసం పార్టీలో ప్రతి కార్యకర్త క్రమ శిక్షణతో పనిచేయాలని పిలుపునిస్తూ ప్రతి సంవత్సరం ఏప్రిల్ ఆరవ తారీఖున పార్టీ ఆవిర్భావ దినోత్సవం జరుపుకుంటు భారతీయ జనతా పార్టీ బలోపేతానికి కార్యకర్తలకు పిలుపునిస్తూ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఇందులో జిల్లా ఉపాధ్యక్షులు కాసా శ్రీనివాసులు కోవూరు అసెంబ్లీ కన్వీనర్ ఇండ్ల వెంకట రాఘవేంద్ర , జిల్లా మాజీ కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి గాజు రాజు చక్రవర్తి, జిల్లా ఓబీసీ మోర్చా ట్రెజరర్ ధోనిపతి శ్రీనివాసులు కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు నెల్లూరురమణారెడ్డి జిల్లా ఎస్సీ మోర్చ అధికార ప్రతినిధి తుమ్మ బ్రహ్మేంద్ర ,మాజీ మండల అధ్యక్షులు అయిన కోట రఘురామయ్య, కోవూరు మండల ప్రధాన కార్యదర్శి పొన్నగంటి వంశీకృష్ణ నెల్లూరు విజయకుమార్ దండుమధు, మునగపాటి పూర్ణ , పంది పాటి జనార్దన్ , పాల్గొనడం జరిగింది.

బుచ్చిరెడ్డిపాళెం అర్బన్‌లో బిజెపి 47 వ ఆవిర్బావ దినోత్సవం

బుచ్చి ఏప్రిల్ 6 ప్రభాతవార్త బిజెపి 47 వ ఆవిర్బావ దినోత్సవం సందర్బంగా జాతీయ అద్యక్షులు నితిన్ సిన్హా ఆదేశాల మేరకు రాష్ట్ర అద్యక్షులు పివిఎన్‌మాదవ్ ఆలోచనలతో జిల్లా అద్యక్షులు ఎస్ వంశీదర్‌రెడ్డి పిలుపు మేరకు బిజెపి అర్బన్ అద్యక్షులు రామిశెట్టి కళ్యాణ్ కుమార్ ఆద్వర్యంలో బుచ్చిరెడ్డిపాళెం అర్బన్‌లో భారతీయ జనతాపార్టీ జెండాలు ఎగుర వేయడం జరిగింది. బుచ్చిరెడ్డిపాళెం అర్బన్ ఏరియాలోని రా మచంద్రాపురం, 20 వవార్డు కోదండరామ స్వామి దేవస్దానం వేనుకవున్న జగనన్న కాలనీలో 18 వవార్డులో,శ్రీరామ్ నగర్‌లో, 14 వార్డులో నూతనంగా 3 దిమ్మీలు నిర్మించి జెండాలు ఎగరవేయడం జరిగింది. కోనేటిమిట్ట ఉన్న పాట జెండాకు రంగులు వేసి జెండా ఎగరవేయడం జరిగింది.మొత్తం నాలుగు చోట్ల జెండా ఎగురవేశారు. ఈకార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యాక్షులు కాసా శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శి ఆలూరు నాగవేణి, కో ఆపరేటివ్ బ్యాంకు సభ్యులు మాచవరం శ్రీనివాసులు, సీనియర్‌నాయకులు పెట్లూరు కృష్ణయ్య, ఓబిసి మోర్చ తిరుపతి జిల్లా ఇంచార్జి గంజం పెంచలప్రసాద్, కిసాన్‌మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి పార్లపల్లి మహేష్‌నాయుడు, బిజెవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి కాసా బాలాజి, మహిళా మోర్చ జిల్లా ఉపాధ్యాక్షులు జడపల్లి రమణమ్మ,ఓబిసి మోర్చ జిల్లా కార్యదర్శి మహిమలూరు ప్రవీణ్‌కుమార్, అర్బన్ ప్రధాన కార్యదర్శి గోలి సురేంద్ర,అర్బన్ ఉపాధ్యాక్షులు యారాసి రామారావు, అర్బన్ కార్యదర్శి గాదంశెట్టి సురేష్,బిజెవైఎం అర్బన్ అద్యక్షులు తానా మణికంఠ, అర్బన్ ప్రధాన కార్యదర్శి ఊకోటి శశికుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా నాయకులు కొండేపాటి గంగా ప్రసాద్ జన్మదిన వేడుకలు

- టిడిపి పార్టీ పటిష్టతకు నాయకులు గంగా ప్రసాద్ సేవలు అభినందనీయం

- ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్

గూడూరు, ఏప్రిల్ 6, ప్రభాతవార్త గూడూరు డివిజన్ లో టిడిపి పార్టీ పటిష్ట తకు నాయకులు గంగా ప్రసాద్ ఎంతో కృషి చేశారని నేను ఎమ్మెల్యేగా ఉన్నానం టే దానికి కారణం గంగా ప్ర సాద్, బీద రవి చంద్ర అని వారి నాయకత్వంలో రాబో యే రోజుల్లో పార్టీ మరింత పటిష్టం కావాలని గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం టిడిపి నాయకులు ప్రముఖ పారిశ్రామికవేత్త కొండేపాటి గంగా ప్రసాద్ పుట్టినరోజు సందర్భంగా గూడూరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కేకును ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ కట్ చేసి నాయకులు, కార్యకర్తలకు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ మాకు అత్యంత ఆప్తులు గంగా ప్రసాద్ సహకారంతో రెండోసారి ఎమ్మెల్యేగా గెలిచానని అనేక సంవత్సరాలుగా డివిజన్‌లో టిడిపి అభ్యర్థుల విజయానికి వారు ఎంతో కృషి చేశారని గుర్తు చేశారు. భగవంతుడిని ఆశీస్సులతో గంగా ప్రసాద్ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని రాబోయే రోజుల్లో టిడిపి పార్టీ మరింత పటిష్టం చేసుకోవాలని సూచించారు.అదే విధంగా చిల్లకూరులో టిడిపి నాయకులు జ్యోతి,ఎమ్మెల్యే సునీల్ కుమార్ ఆధ్వర్యంలో గంగా ప్రసాద్ జన్మదిన సంబరాలు చేసుకున్నారు. అనంతరం అక్కడి నుండి బయలుదేరి సులూరుపేటలో గంగా ప్రసాద్ నివాసం చేరుకొన ప్రతి నాయకుడు, కార్యకర్త జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కిరణ్ కుమార్, శ్రీనివాసులు, మట్టం శ్రావణి రెడ్డి,వెం కటేశ్వరరాజు, శివకుమార్, వైఎస్ఆర్, దువ్వూరు రాజశేఖర్ రెడ్డి చిట్టిటి నారాయణ, చిల్లకూరు పట్టాభి రామిరెడ్డి, యశ్వంతు, జానకిరామ్ రెడ్డి, ప్రవీణ్ కుమార్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ప్రవేటు బస్సు ఢీకొని వ్యక్తి మృతి

దుత్తలూరు ఏప్రిల్ 6 ప్రభాతవార్త ప్రవేటు ట్రావెల్స్ బస్సు ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని తెడ్డుపాడు బిసి కాలనీ వద్ద 565 వ జాతీయ రహదారిపై సోమవారం జరిగింది. పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. నర్రవాడ గ్రామీణ ప్రగతి బ్యాంకులో గోల్డ్ అప్రైజర్‌గా పనిచేస్తున్న చందులూరి బ్రహ్మనందం (74) తెడ్డుపాడు బిసి కాలనీలో నివాసం ఉంటున్న ఇంటికి వెళ్ళి మధ్యాహ్నం బోజనం అనంతరం తిరిగి నర్రవాడకు బైకుపైన బైలు దేరాడు. ఈ క్రమంలో బద్వేల్ నుండి పామూరు వైపు వేగంగా వెళుతున్న ఎస్ఆర్ ట్రావెల్స్ బస్సు బైకును ఢీకొనడంతో బ్రహ్మనందరం రోడ్డుపై పడి తలకు తీవ్ర గాయాలు కావడంతో తీవ్ర రక్తస్రావం అయి అక్కడిక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న స్దానిక పోలీసులు సంఘటనా స్దలానికి చేరుకొని వివరాలు నమోదు చేసుకొని కేసు దర్యాప్తు చేస్తున్నారు. ప్రమాదానికి కారణమైన ట్రావెల్స్ బస్సును దుత్తలూరు పోలీస్ స్టేషన్‌కు తరలించారు. మృతునిది ప్రకాశం జిల్లా రాళ్ళపాడు కట్టకిందపల్లి కాగా నర్రవాడ బ్యాంకులో గత కొనేళ్ళగా గోల్డ్ అప్రైజర్‌గా పనిచేస్తున్నాడు. మృతునికి భార్య,ఇద్దరు కుమార్తెలు,కుమారుడు ఉన్నారు.దీంతో బిసి కాలనీలో విషాద చాయాలు అలముకున్నాయి.